# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 07, జనవరి 2026 | 16 పేజీలు






## ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలు పరిష్కరిస్తాం

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

2లో...




- తప్పుల తడక ముసాయిదా జాబితా
- ఫిర్యాదులపై క్షేత్రస్థాయి విచారణ
- నివాసం ఒక వార్డులో.. ఓట్లు మరో వార్డులో
- ఉమ్మడి నల్గొండ జిల్లాలో 18 మున్సిపాలిటీల్లో పూర్తయిన ఫిర్యాదుల స్వీకరణ
- మున్సిపాలిటీ, జిల్లాస్థాయిలో రాజకీయ పక్షాల సమావేశాల నిర్వహణ

2 లో..

# వెల్లువెత్తిన.. ఫిర్యాదులు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** మున్సిపాలిటీ ఎన్నికలు త్వరలో నిర్వహించేందుకు రాష్ట ప్రభుత్వం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో మున్సిపాలిటీల పరిధిలో ఓటర్ల ముసాయిదా జాబితాలు అధికారులు సిద్ధం చేస్తున్నారు. ఈనెల 4 వరకు ఓటర్ల జాబితాలపై ఫిర్యాదులను స్వీకరించారు. ఈనెల 10న ఓటర్ల ముసాయిదా తుది జాబితాను విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ఈనెల 5న ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలలో వివిధ రాజకీయ పక్షాల నాయకులతో కమిషనర్లు ముసాయిదా ఓటరు జాబితా పై సమావేశాలు నిర్వహించి ఫిర్యాదులను స్వీకరించారు.

అదేవిధంగా మంగళవారం జిల్లాస్థాయిలో వివిధ పార్టీల నాయకులతో కలెక్టర్లు సమావేశాలు నిర్వహించి ఓటర్ల జాబితాలపై చర్చించారు. వచ్చిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని కలెక్టర్లు ఆదేశించారు. దీంతో తప్పుల తడకగా ఉన్న ఓటర్ల జాబితాలను సవరించేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 18 మున్సిపాలిటీలలో 1556 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. కోదాడ మున్సిపాలిటీలో 131, సూర్యాపేటలో 238, హుజూర్నగర్ లో 197, నేరేడుచర్లలో 98, తిరుమలగిరిలో 17 ఫిర్యాదులు వచ్చాయి. నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో 139, హాలియాలో 105, దేవరకొండలో 64, చండూరులో 26, మిర్యాలగూడలో 106, మోత్కూర్ లో 02, ఆలేరులో 23, భువనగిరిలో 45, పోచంపల్లిలో 21, నందికొండలో 18, చిట్యాల లో 258, చౌటుప్పల్ లో 12,



2 లో..

# ఆశలు.. అడియాశలు

- గత యాసంగి సీజన్ బోనస్ ఎగనామమేనా..!
- అన్నదాతల అక్రందన పట్టని అధికారులు
- కర్షకులకు తప్పని ఎదురుచూపులు
- ఉమ్మడి జిల్లాలో పేరుకుపోయిన గత యాసింగ్ సీజన్ బోనస్ 35.05 కోట్లు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** వానాకాలం సీజన్ ముగిసిపోయి మరో పంట చక్రం ప్రారంభమైనా, గత యాసంగి సీజన్‌కు సంబంధించిన బోనస్ మాత్రం ఇప్పటికీ అన్నదాతలకు అందని ద్రాక్షగానే మారింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో రైతులకు చెల్లించాల్సిన యాసంగి బోనస్ మొత్తం రూ.35.05 కోట్ల బకాయిలు ఉండటంతో వేలాది మంది కర్షకులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో 366 మంది రైతుల నుంచి 1291 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని గత యాసంగి సీజన్లో కొనుగోలు చేశారు .ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రూపకంగా



2 లో..

# సైదన్న సన్నిధిలో.. దోపిడి రాజ్యం

**పాలకవీడు, జనవరి,6, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం సూర్యపేట జిల్లా పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ దర్గా ఉంది ఈ దర్గా కు 400 ఏళ్ళ సంవత్సరాల చరిత్ర ఉన్నది ఇక్కడికి పెద్ద సంఖ్యలో ముస్లింలు అలాగే హిందువులు అంతేకాకుండా ఇతర మతస్తులు మతాల వాళ్ళు కూడా ఇక్కడికి పెద్ద ఎత్తున వచ్చి సైదులు స్వామిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకుని వెళ్తారు. ఈ యొక్కజాన్ పహాడ్ దర్గా 1983 వ సంవత్సరం లో వక్ఫ్ బోర్డు ఆధీనంలో తీసుకుంది అప్పటినుండి ప్రతి సంవత్సరం దర్గాకు వేలంపాట పెట్టి ఒక సంవత్సరానికి ఇంత అని టెండర్ వేసే వాళ్ళ టెండరుదారులు పాల్గొనేవారు టెండర్ అత్యధికంగా ఎవరైతే టెండర్ ధర ఎక్కువ వేస్తారో వారికి ఒక సంవత్సరానికి గాను దర్గా వద్ద వచ్చే కానుకలు, తోళ్ళు ,లడ్లు, కొబ్బరి చిప్పలు, కొబ్బరికాయలు, ఇక ఇతరత్రా మొత్తం కలిపి ఒక

## వెల్లువెత్తిన ఫిర్యాదులు

**(మొదటి పేజీ తరువాయి..)**

యాదగిరిగుట్టలో 56 ఫిర్యాదులు స్వీకరించారు. చిట్యాల మున్సిపాలిటీలో అత్యధికంగా ఫిర్యాదులు రాగా మోత్కూరు మున్సిపాలిటీలో కేవలము రెండు ఫిర్యాదులు మాత్రమే వచ్చాయి. ఒక వార్డులో నివాసము ఉండగా వారి పేర్లు మరో వార్డులోని ఓటర్ల జాబితాలో నమోదు చేశారు. ఒక కుటుంబంలోని వారి ఓట్లు అన్ని వేరువేరు వార్డుల్లో ఓటర్ల జాబితాలో నమోదు చేయడం పట్ల ఫిర్యాదులు పెద్ద సంఖ్యలో వచ్చాయి. అంతేకాకుండా ఓటర్ల పేర్లు కూడా పలుచోట్ల తప్పుగా ముద్రించారు. కొందరు ఓట్లు అసలు ఓటర్ల జాబితాలోనే కనిపించడం లేదు.రాజకీయ పక్షాల నాయకుల తో నిర్వహించిన సమావేశంలో ఈ ఫిర్యాదులను చర్చించారు. ఈనెల 1న వార్డుల వారీగా ఓటరు జాబితాను ప్రచురించారు. 4వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించారు. తప్పులను సరిదిద్దాలని వివిధ పార్టీల నాయకులు సమావేశాల్లో డిమాండ్ చేశారు. కాగా మున్సిపాలిటీలలో ముసాయిదా ఓటరు జాబితా పై స్వీకరించిన ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఓటరు జాబితాలను రూపొందించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశించారు. మంగళవారము కలెక్టరేట్ కార్యాలయంలో గుర్తింపు పొందిన వివిధ పార్టీల నాయకులు, మున్సిపల్ కమిషనర్లు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితాలో నమోదై నివసిస్తున్న చిరునామా ప్రకారం ఒకే కుటుంబంలోని సభ్యుల ఓట్లు అన్ని ఒకే వార్డులో వచ్చే విధంగా ముసాయిదా జాబితాలను తయారు చేయాలన్నారు. వార్డుల విభజన, మ్యాపింగ్ వాటి స్థాయి అధికారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి సజావుగా రూపొందించాలని సూచించారు. 2025 అక్టోబర్ 1 నాటి ఓటరు జాబితాను ఆధారంగా చేసుకొని ముసాయిదా ఓటర్ జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిపై వచ్చిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి విచారణ చేసి ముసాయిదా జాబితాను తయారు చేయాల్సి ఉంటుంది. సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలలో వచ్చిన ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో అధికారులు విచారణ చేపట్టేందుకు సిద్ధమవుతున్నారు. లేనిపక్షంలో ఇబ్బందులు తలెత్తనున్నాయి.

తుది ముసాయిదా జాబితా విడుదలకు మరో మూడు రోజులు మాత్రమే సమయం ఉండడంతో అధికారులు వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి పరిశీలన యుద్ధప్రాతిపదికప్తె చేయాల్సి ఉంటుంది. ఇది ఇలా ఉండగా ఓటర్ల ముసాయిదా జాబితాలు సిద్ధం చేయడం, రాజకీయ పక్షాల నాయకులతో సమావేశాలు నిర్వహించడం చూస్తుంటే ప్రభుత్వము సాధ్యమైనంత తొందరలోనే నోటిఫికేషన్ జారీ చేసి మున్సిపాలిటీ ఎన్నికలను నిర్వహించేందుకు సిద్ధమవుతుందని అర్థమవుతుంది. మున్సిపాలిటీల పరిధిలో కూడా రాజకీయ సమీకరణలు జరుగుతున్నాయి. ఇప్పటికే కొందరు మాజీ కౌన్సిలర్లు అధికార పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో మాజీ కౌన్సిలర్లు రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్నారు. అవకాశం వస్తే తిరిగి కాంగ్రెస్ పక్షాన పోటీ చేసి గెలుపొందేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

## ఆశలు అడియాశలు?

**(మొదటి పేజీ తరువాయి..)**

రైతులకు 64.58 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయాల్సి ఉంది .అలాగే నల్గొండ జిల్లాలో 25 51 మంది రైతుల నుంచి 17.835 మెట్రిక్ టన్నులధాన్యాన్ని కొనుగోలు చేస్తే బోనస్ రూపకంగా రైతులకు 8.91 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయకపోవడంతో గత ఆరు మాసాలుగా నిరీక్షణలు చేస్తున్నారు. అదే సూర్యాపేట జిల్లాలో 7266 మంది రైతుల నుంచి 51 001.75 0 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఖరీదు చేస్తే రైతులకు బోనస్ రూపకంగా 143 కోట్ల రూపాయలు జమ చేయాల్సి ఉండగా కేవలం 118.32 కోట్ల రూపాయలను బోనస్ రూపకంగా రైతుల ఖాతాల్లో జమ చేసింది .మరో 25.50 కోట్ల రూపాయల బోనస్ గత ఆరు నెలలుగా రైతుల ఖాతాల్లో జమకు చేయకపోవడంతో నిత్యం బ్యాంకులో చుట్టూ అనేక మంది రైతులు ప్రదక్షి ణలు చేస్తూనే ఉన్నారు. అమలు శూన్యం..యాసంగి సీజన్‌లో ప్రభుత్వం ప్రకటించిన బోనస్ రైతుల్లో ఆశలు రేకెత్తించింది. అయితే పంటలు విక్రయించి నెలలు గడిచినా బోనస్ జమ కాలేదు. అధికారుల చుట్టూ తిరుగుతున్నా స్పష్టమైన సమాధానం లేకపోవడం రైతులను మరింత నిరాశకు గురి చేస్తోంది. అప్పుల ఊబిలో అన్నదాతలు..బోనస్ వస్తుందన్న నమ్మకంతో చాలామంది రైతులువిత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులుఅప్పుల మీదే భరించారు. ఇప్పుడు బోనస్ రాకపోవడంతో బ్యాంకులు, ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల ఒత్తిళ్లు తట్టుకోలేక ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో పరిస్థితి..ఉమ్మడి నల్గొండ జిల్లాలోని అనేక మండలాల్లో రైతులు యాసంగి పంటను కొనుగోలు కేంద్రాలకు సరఫరా చేశారు. సంబంధిత లెక్కల ప్రకారం మొత్తం రూ.35.05 కోట్ల బోనస్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఇంత భారీ మొత్తం చెల్లింపులు నిలిచిపోవడం వెనుక:శాఖల మధ్య సమన్వయ లోపమా? నిధుల కొరతనా? నిరక్ష్య ధోరణినా? అనే ప్రశ్నలు రైతుల్లో ఉత్పన్నమవుతున్నాయి. అధికారుల మోనం..రైతులు ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా, ధర్నాలు చేసినా అధికార యంత్రాంగంలో కదలిక కనిపించడం లేదు. "త్వరలో చెల్లిస్తాం" అనే హామీలు తప్ప స్పష్టమైన గడువు చెప్పడం లేదు. ఈ మోనం రైతుల ఆగ్రహానికి దారితీస్తోంది. పెండింగ్‌లో ఉన్న యాసంగి బోనస్‌ను వెంటనే విడుదల చేయాలని, స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించాలని, భవిష్యత్తులో ఇలాంటి జాప్యం జరగకుండా విధానపరమైన మార్పులు చేయాలని రైతుల నుండి డిమాండ్లు వెలబడుతున్నాయిఆశలపై నీళ్ల చల్లుతున్న జాప్యం..ఒకవైపు సాగు ఖర్చులు పెరుగుతుండగా, మరోవైపు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం అన్నదాతల విశ్వాసాన్ని దెబ్బతీస్తోంది. "ఇకపై బోనస్‌లపై ఆశలు వదులుకోవాల్సిందేనా?" అనే ప్రశ్న ప్రతి రైతు మనసులో మెదులుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, రైతుల ఆక్రందనకు పరిష్కారం చూపకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాలు ఉధృతమయ్యే అవకాశముందని రైతు సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.

## సైదన్న సన్నిధిలో దోపిడీ రాజ్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

సంవత్సరానికి ఆర్డర్ మెమో కాఫీ ఇచ్చేది కానీ ఇప్పుడు కొంతమంది ప్రైవేటు వ్యక్తులు గుట్టు చప్పుడు కాకుండా స్థానిక నాయకులు ప్రైవేటు వ్యక్తులు వక్ఫ్ బోర్డు అధికారులతో చేతులు కలిపి చట్టం విరుద్ధంగా వారానికి రెండు లక్షల రూపాయలు చొప్పున ప్రైవేట్ వ్యక్తులకు దర్గాను అప్పజెప్పినారు. దర్గాను ప్రైవేటు వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకొని భక్తుల వద్ద నుండి అధిక వసూలు చేసి భక్తుల జేబులు గుల్ల చేస్తున్నారు. సుమారు ఒక వారానికి దర్గాకు వచ్చే ఆదాయం మూడు నుండి ఆరు లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని స్థానికులు అంటున్నారు ఇలాంటి దర్గాకు వచ్చే ఆదాయాన్ని ప్రైవేటు వ్యక్తులు దోచుకుంటున్నారు కావున ఇట్టి విషయం వక్ఫ్ బోర్డు అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులు మండల స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ గారు ప్రాథమిక విచారణ జరిపి ఇలాంటి చర్యలను ఖండించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా దర్గాను కాపాడాలని భక్తులు స్థానికులు కోరుకుంటున్నారు ఇప్పటికీ దర్గా బోర్డ్ స్వాధీనం చేసుకుని 43 సంవత్సరాలయింది ఈ దర్గా నుండి ఇప్పుడు వేలం పాట ద్వారా సుమారు సంవత్సరానికి కోటినర ఆదాయం వెళ్తుంది కానీ ఇక్కడ అభివృద్ధి స్థానిక మంత్రి భారీ నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖమంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులే కానీ వక్ఫ్ బోర్డ్ చేసిన అభివృద్ధి పనులు నామ మాత్రమే మరి ఇంత పెద్ద దర్గా అయి ఉండి ఇక్కడికి వచ్చిన భక్తులు సౌకర్యాలు లేక నానా అవస్థలు పడుతున్నారు దర్గాకి ఇంత ఆదాయం వస్తుంది ఈ ఆదాయం ఎటు పోతుందో ఎక్కడ ఖర్చు పెడుతున్నారో ఎలాంటి వివరాలు స్థానికులు గాని స్థానిక ప్రజాప్రతినిధులు కానీ భక్తులు గాని మండల జిల్లా స్థాయి అధికారులు గాని తెలియదు ఇక్కడ సరైన సిబ్బంది లేదు సిబ్బంది కొరత ఉన్నది ఇక్కడ సంవత్సరానికి ఒకసారి జరిగే ఉర్సు ఉత్సవాలు ప్రతి సంవత్సరం జనవరి నెలలో సంక్రాంతి వెళ్లిన శుక్రవారం శుక్రవారం ఉర్సు ఉత్సవాలు జరుగుతాయి ప్రతి సంవత్సరం ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఒక నెల ముందు జిల్లా అధికారులు మండల అధికారులు, వక్ఫ్ బోర్డు అధికారులు అధికారులలతో కలిసి ఒక సమావేశం ఏర్పాటు చేసి ఉర్సు ఉత్సవాలకు సంబంధించి మౌలిక సదుపాయాలకు వసతులకు రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి అన్ని డిపార్ట్మెంట్లు వారు వచ్చి ఎవరి బాధ్యతలు వారు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మీటింగులో తెలిపేవారు కానీ ఇంకా సుమారు 15 రోజులు ఉన్న ఉర్సు ఉత్సవాల గురించి ఇంతవరకు రివ్యూ మీటింగ్ లేదు రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షల సంఖ్యలో భక్తులువస్తారు ఇంత ప్రసిద్ధిగాంచిన దర్గాను చిన్నచూపు చూడటం ఏమిటని భక్తులు వాపోతున్నారు. దర్గాకు రావాలంటేనే భయం వేస్తుంది భక్తుడు జాన్ పహాడ్ దర్గా వచ్చిన దగ్గర నుండి వెళ్లే వరకు నిలువు దోపిడి ఒక కోడిని తీసుకొని వస్తే గుడి చుట్టూ ప్రదక్షిణ చేసి జండా ఇచ్చినందుకు వంద రూపాయలు కోడిని హలాలు చేసినందుకు 30 రూపాయలు అదే కోడి మాంసం పలావ్ వండి దర్గాలో ఫాతెహా మొక్కు చెల్లించినందుకు 516 ఒక కేజీ కోడి 200 రూపాయలు అయితే ఇక్కడ కోడిని తీసుకొనివస్తే 640 తీసుకుంటున్నారు అలాగే ఒక మేకపోతు తీసుకొని వెళ్తే రెండు జండాలకి 200 రూపాయలు వేట పోతూ అలలు చేస్తే 700 ఫాతేహాలు చెల్లిస్తే 1600 ఇలా ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఇక దర్గా లోపల పూజారి 20 రూపాయల అంత్రాన్ని వంద రూపాయలకి కడుతున్నాడు కందూరు చేసిన భక్తుడు దగ్గర నుండి కొబ్బరికాయ నిమ్మకాయ గట్టి 500 రూపాయలు బలవంతంగా వసూలు చేస్తున్నారు దర్గాలో చాధర్ కప్పాలంటే 200 నుంచి 500 రూపాయలు దౌర్జన్యంగా వసూలు చేస్తున్నారని భక్తులు మండిపడుతున్నారు. ఎవ్వరికీ ఐన పిర్యాదు చేద్దామా ఎక్కడ కూడా సమాచార బోర్డులు లేవు ఏమి చెయ్యాలో ఇలాంటివన్నీ ఎవ్వరికీ చెప్పుకోవాలో తెలియక భక్తులు ఏం చేయాలో తెలియక వార్త న్యూస్టుడేకు సంప్రదించడం జరిగింది.



## ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలు పరిష్కరిస్తాం

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ వార్డుల వారీగా ఈ నెల 1న ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీ హనుమంతరావు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మినీ మీటింగ్ హాల్‌లో మున్సిపల్ ఎన్నికల ముసాయిదా ఓటరు జాబితాపై నిర్వహించిన సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీ భాస్కర్ రావు, రెవెన్యూ డివిజనల్ అధికారులు శ్రీ కృష్ణారెడ్డి, శ్రీ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాలపై వచ్చిన అభ్యంతరాలను సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఒక వార్డుకు చెందిన ఓటర్లు మరో వార్డులో నమోదు కావడం, ఒకే కుటుంబానికి చెందిన ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాలలో ఉండడం, ఒక కాలనీకి చెందిన ఓటర్లు రెండు లేదా మూడు పోలింగ్ కేంద్రాలలో నమోదవడం వంటి అంశాలపై అధికంగా అభ్యంతరాలు వచ్చినట్లు పేర్కొన్నారు. వార్డు వారీగా ప్రచురించిన ఓటరు జాబితాలపై ప్రత్యేక దృష్టి సారించి పునః పరిశీలన చేపడుతున్నామని, ఈ విషయాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ నెల 9వ తేదీలోగా అన్ని అభ్యంతరాలను పరిశీలించి, 10వ తేదీన తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు తెలిపారు. అంతవరకు ఇంకా ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీలు తెలియజేయాలని కోరారు. అక్టోబర్ 1, 2025 నాటికి ఓటరు జాబితాలో అప్డేట్ అయిన వివరాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని తుది జాబితా రూపొందించబడుతుందని స్పష్టం చేశారు. ఎలాంటి పొరపాట్లు లేని ఓటరు జాబితాను సిద్ధం చేసి మున్సిపల్ ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నామని, ఇందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ, తుది ఓటరు జాబితా ప్రకటించే ముందు వార్డు హద్దులను ఖరారు చేయాలని, కొత్తగా ఇంటి నంబర్లు కేటాయించిన ప్రాంతాల్లో ఓటరు జాబితా సరిపోలడం లేదని తెలిపారు. ఒకే ఇంటికి చెందిన ఓట్లు వేర్వేరు వార్డులకు వెళ్లడం, డబుల్ ఓట్లు, మృతుల ఓట్లు తొలగించాలని కోరారు. అద్దె ఇళ్లలో నివసించే వారికి రెండు, మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని, వాటిని తొలగించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సమావేశంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి కె. వెంకటేష్, కిష్టయ్య, బీఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ నుంచి బట్టు రామచంద్రయ్య, మహేందర్, బలరాం, సీపీఐ(ఎం) నుండి బట్టుపల్లి అనురాధ, ధనలక్ష్మి, బీఎస్పీ నుంచి నాగేష్, టీడీపీ నుంచి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తాళిం మస్తాన్ మోలా ముష్కిల్ కుషా దర్గా ఉర్సు మహోత్సవాలు

**ఖమ్మం కల్చరల్ జనవరి 6 ప్రభాతవార్త**

ఖమ్మం నగ రంలోనితాళిం మ స్తాన్ మోలా ముష్కిల్ కుషా దర్గా నందుగంధము మరి యు ఉర్సు మహోత్సవ కా ర్యక్రమం వై భవంగా ని ర్వహించారు. ఉరు సు పండగ కార్య క్రమము భారీ ఎత్తున నిర్వహించారు. హవేలీ రెస్టారెంట్ పక్కన దర్గా ప్రాంగణంలో ఉత్సవాలు జరిగినాయి మరియు దీంట్లో భాగంగా ముజావర్ ఎస్కే అక్బర్ వారి కుటుంబ సభ్యులు పండగ ప్రతి సంవత్సరం ఊరేగింపుతో భాజా భజంత్రీలతో గుర్రపు సవారితో 2000 మందికి 20 సంవత్సరాలు నుండి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తులు కూడా తమకు తోచిన సహాయం ముజావర్ కి అందిస్తూ ఉన్నారు . ముజావర్ కూడా మిగతా ఖర్చులు భరిస్తూ కార్యక్రమం భారీ ఎత్తున చేస్తూ ఉన్నారు. భక్తులు ఇక్కడికి చేరుకొని తమ మొక్కులు తీర్చుకోవడం జరుగుతుంది. ప్రతి శుక్రవారం కూడా ఇక్కడికి కందుర్లు చేసుకోవడానికి చుట్టుపక్క జిల్లాల నుంచి కూడా జనం రావటం జరుగుతుంది కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కూడా ముజావర్ తరఫున శుభాకాంక్షలు తెలిపారు.

# మాటలతో కాదు... చేతలతో సమాధానం...

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 06**

ప్రజాస్వామ్యంలో విమర్శలు సహజం.ప్రజల అసౌకర్యాలు మా దృష్టికి తీసుకువచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు. గ్రామాభివృద్దే మా లక్ష్యం, ఆదిశ గానే పనులు చేపడుతున్నాం అని అన్నారు నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్. నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో గత పాలకుల హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన రోడ్డు మరమ్మతుల పనుల కారణంగా వాహనదారులకు అనేక ఇబ్బందులు అవుతున్నాయి. ఈ విషయమై నూతన సర్పంచ్ మరియు పాలకమండలి సభ్యులపై ప్రత్యక్షంగా పరోక్షంగా పలువురు విమర్శనాస్త్రాలు సంధిస్తూ ఉండడంతో వారి విమర్శలకు తనదైన శైలిలో మాటలతో కాకుండా చేతలతో దీటైన సమాధానమిచ్చారు భరత్.

**సమస్యపై తక్షణ స్పందన:**

గ్రామంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారడంపై పలువురు సోషల్ మీడియా వేదికగా మరియు ప్రత్యక్షంగా విమర్శలు (కౌంటర్లు) గుప్పించారు. ఈ సమస్యను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సర్పంచ్, ఎవరినీ నొప్పించకుండా పనులే సమాధానం చెబుతాయని భావించి రంగంలోకి దిగారు. విమర్శలు వచ్చిన వెంటనే స్పందించి ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రధాన కూడళ్లలోని గుంతలను



వెంటనే పూడ్చివేయించారు. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు అవసరమైన మరమ్మత్తులు చేయించి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని ఏ వార్డులో ఎటువంటి సమస్య తెలిపిన తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి శతవిధాల ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కట్టంగూర్, జనవరి 6, ప్రభాతవార్త,**



లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో నల్లగొండ లైన్స్ క్లబ్ సహకారంతో మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హంగర్ సర్వీస్ వీక్ లో భాగంగా 200 మంది గర్భిణీ స్త్రీలకు, రోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్మోహన్ పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండి ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ జిల్లా సెకండ్ వైస్ డిస్ట్రిక్ గవర్నర్ కోడె సతీష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు రామకృష్ణ, జీఎస్టీ కోఆర్డినేటర్ రవీందర్రావు, బాచుపల్లి, జెల్లా దశరథ, జోన్ చైర్మన్ బుడిగ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ ఎర్ర శివలింగారెడ్డి, మండల వైద్యాధికారి డాక్టర్ బి.శ్వేత, విజయలక్ష్మి ఏదుల్ల అంజిరెడ్డి కర్నాటి విష్ణు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చిక్కు శేఖర్,ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, కోశాధికారి పోగుల రాములుగౌడ్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ సభ్యులు కడారి మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, మంగదుడ్ల శ్రీనివాస్, బొడ్డుపల్లి వెంకన్న ఉన్నారు.

# లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పట్టా పొందిన కళ్యాణ్ గౌడ్‌కు ఎమ్మెల్యే వేముల అభినందనలు

**చిట్యాల రూరల్, జనవరి 06, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని తాళ్లవెల్లంల గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు జనగాం రవీందర్ గౌడ్, మంగ దంపతుల కుమారుడు జనగాం కళ్యాణ్ గౌడ్ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ (ఎల్ఎస్ఈ) విశ్వవిద్యాలయంలో సోషల్ అండ్ పబ్లిక్ పాలసీ విభాగంలో మాస్టర్స్ డిగ్రీ (ఎంఎస్సీ) పట్టా సాధించి లండన్ పర్యటన ముగించుకుని ఇటీవల స్వదేశానికి తిరిగొచ్చారు. ఈనేపథ్యంలో కళ్యాణ్ గౌడ్ ఆయన తండ్రి రవీందర్ గౌడ్ తో కలిసి మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే



వేముల వీరేశంను తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు ఎమ్మెల్యేను శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లండన్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ పట్టా సాధించిన కళ్యాణ్ గౌడ్ ను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. అనంతరం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణత సాధించి లండన్ యూనివర్సిటీ నుంచి పట్టా పుచ్చుకున్నందుకు మాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఆ దేవుడి ఆశీస్సులు తమ కుమారుడిపై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతి

**కట్టంగూర్, జనవరి 6, ప్రభాతవార్త,**



వార్డులో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని కట్టంగూర్ విద్యుత్ శాఖ ఏ.ఇ.కి మండలంలోని చెరువుఅన్నారం 7వ వార్డ్ మెంబర్ గున్నాల నాగరాజు వినతిపత్రాన్ని అందజేశారు. చెర్వుఅన్నారం గ్రామం లోని 7వ వార్డ్ పరిధిలో 3 బజార్లకు విధి లైట్లు లేక రాత్రి సమయంలో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. చీకటి లో బయటికి రావాలంటే విష సర్పాలు, కుక్కలు కనిపియ్యక ఎక్కడ ఏముందో అని బయపడుతున్నారని, కావున ఇట్టి సమస్యను వెంటనే నూతన లైన్ ఏర్పాటు చెయ్యాలని విద్యుత్ శాఖ ఏ.ఈ. ని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించి తొందరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు.

# ఎంపీడీవో జయలక్ష్మిని కలిసిన నాయకులు

**చిట్యాల రూరల్, జనవరి 06, ప్రభాతవార్త :**



చిన్నకాపర్తిలో పంచాయతీ ఎన్నికల్లో పోలైన బ్యాలెట్ పత్రాలు మురుగు కాల్వలో లభించిన ఘటనలో చిట్యాల ఎంపీడీవో ఎస్సీ జయలక్ష్మిపై అధి కారులు విధించిన సస్పెన్షన్ను ఇటీవల ఎత్తి వేయడంతో జయలక్ష్మి తిరిగి బాధ్యతలు స్వీక రించారు. ఈనేపథ్యంలో ఉరుమడ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లపు బుద్ధుడు, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి మంగళవారం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎంపీడీవో జయలక్ష్మిని శాలువాలతో ఘనంగా సన్మానించి, ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# ఉప్పలమ్మని దర్శించుకున్న భరత్..

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 06** స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో అమ్మవారికి నమస్కరించి ప్రచారాన్ని ప్రారంభించామని నార్కట్పల్లి సర్పంచ్ భరత్ గౌడ్ అన్నారు, నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్,6వ వార్డ్ సభ్యుడు బకరం జనార్ధన్ మంగళవారం 6వ వార్డులో కమిటీ హాల్ దగ్గర చెట్టు కింద ఉప్పలమ్మ తల్లి తాను ఎన్నికలలో గెలిచిన సందర్భంగా అమ్మవారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ భరత్ మాట్లాడుతూ త్వరలో ఆలయ నిర్మాణ ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మంద గోపాల్, లింగాల ముత్తయ్య, లింగాల నాగరాజు, ఇరుకుల సంపత్ మంద నాగరాజు, లింగాల దేవేందర్, మంద రవి ,మంద మహేష్, బాజా హేమంత్ ,బాజా భాను, మంద జానీ, పందుల రాకేష్, కొత్తూరు నవీన్, మంద భరత్, మంద అరుణ్ ప్రసాద్, ఎన్న మాల నర్సింహా,తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచి నో హెల్మెట్ నో పెట్రోల్ నిబంధన అమలు

**కట్టంగూర్ యస్.ఐ. మునుగోటి రవీందర్**

**కట్టంగూర్, జనవరి 6, ప్రభాతవార్త,** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తీసుకున్న నిర్ణయం మేరకు నేటి నుంచి కట్టంగూర్ మండల వ్యాప్తంగానో హెల్మెట్ – నో పెట్రోల్.. నిబంధనను అమలు చేయనున్నట్లు కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిర్ణయం ప్రకారం మండల



పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయరాదని స్పష్టమైన ఆదేశాలు జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని యస్.ఐ. వివరించారు. ఇప్పటికే మండల వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బందికి ఈ నిబంధన అమలుపై స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగిందని , అలాగే, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహించామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల తల గాయాలు తీవ్రంగా మారి ప్రాణనష్టం సంభవిస్తున్న ఘటనలు ఎక్కువగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎస్సై రవీందర్ వివరించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన భద్రతతో పాటు కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మాత్రమే వాహనం నడపాలని సూచించారు.

# దివ్యాంగుడిని ఆదుకోవాలి

**బాధితుడిని కలెక్టరేట్కు వీల్చైర్లో తీసుకువచ్చిన సర్పంచ్**

**కట్టంగూర్, జనవరి 6, ప్రభాతవార్త,** ఆపదలో సమయంలో నేనున్నా నని ముందుకొచ్చి మానవత్వాన్ని చాటుకున్నారు కట్టంగూరు మండలం కలిమెర గ్రామ సర్పంచ్ తోటకూరి జలజ యాదయ్య. కలిమెర గ్రామానికి చెందిన బెల్లి వెంకన్న అనే వ్యక్తికి రెండున్నరేళ్ల క్రితం పక్షవాతం వచ్చి కాళ్లు, చేతులు, నోటి మాట సైతం పడిపోయింది. ఈ క్రమంలో తాను సేవలు చేయలేనంటూ భార్య తన



కుమార్తెను తీసుకొని తీసుకొని తల్లిగారింటికి వెళ్లింది. దీంతో మరింత క్రుంగిపోయిన వెంకన్నకు సర్పంచ్ జలజ యాదయ్య అండగా నిలిచారు. వెంకన్నను తన సొంత ఖర్చుతో వీల్చె ర్లో కలెక్టరేట్కు తీసుకొచ్చి, అతని దీనస్థితిని కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వం తరపున ఆదుకోవాలని కోరారు.వీరి వెంట వెంకటయ్య గౌడ్, నాగోజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచులకు శిక్షణ

**నడిగూడెం, జనవరి 6, ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ పాలకవర్గాలు డిసెంబర్ 22న కొలువుదీరడంతో సర్పంచులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. 2018 పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం పంచాయతీ అధికారులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు గ్రామసభల నిర్వహణ, బిల్లులు, పంచాయతీ సమావేశాల నిర్వహణపై శిక్షణ ఇవ్వనున్నారు. అంతేకాకుండా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఉపాధి అవకాశాలు, ఆర్థిక అభివృద్ధిలో పంచాయతీల పాత్ర, వ్యవసాయము, ఆర్గానిక్ పారిశుధ్యం, జనన మరణాల నమోదు తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. సంక్రాంతి తర్వాత శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారు. ముందుగా సర్పంచులకు శిక్షణ ఇచ్చి ఆ తర్వాత ఉపసర్పంచ్ లకు వార్డు సభ్యులకు శిక్షణ ఇస్తారు. జిల్లాలో 486 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఒక్కొక్క బ్యాచ్ కు 50 మందిని ఆహ్వానించి ప్రతిరోజు రెండు పూటలు వందమందికి శిక్షణ ఇవ్వనున్నారు. ఐదు రోజులపాటు శిక్షణ ఇచ్చేలా ప్రణాళిక రూపొందించారు. జిల్లాలో ఎనిమిది మంది రిసోర్స్ పర్సనల్ ఎంపిక చేసి హైదరాబాదులోని రాజేంద్రనగర్ లో గ్రామీణ అభివృద్ధి కేంద్రంలో శిక్షణ ఇస్తున్నారు. ఈనెల 5న శిక్షణ ప్రారంభమైంది. ఐదు రోజులపాటు శిక్షణ ఇస్తారు. ఆ తర్వాత రిసోర్స్ పర్సన్ లు సర్పంచులు, వార్డు సభ్యులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అధికారుల నుండి ఆదేశాలు రాగానే శిక్షణ ప్రారంభించేందుకు జిల్లాస్థాయిలో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపిక

**నడిగూడెం, జనవరి 6, ప్రభాత వార్త:**



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో సాంఘిక శాస్త్రం(టీజీటీ) ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న అంబటి సాయమ్మ సావిత్రి బా యి పూలే అవార్డుకు ఎంపికయ్యారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని ఈనెల 3న నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో విద్యాశాఖ అధికారులు సావిత్రిబాయి పూలే అవార్డులకు పలువురు ఉపాధ్యాయులను ఎంపిక చేయగా సాయమ్మ జిల్లా స్థాయిలో పూలే అవార్డుకు ఎంపికయ్యారు. ఈనెల 8న సూర్యాపేటలో నిర్వహించే అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆమె జిల్లా అధికారుల నుండి అవార్డును స్వీకరించనున్నారు. అవార్డుకు ఎంపికైన సాయమ్మను ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ విజయశ్రీ, సునీత, ఉపాధ్యాయులు అభినందించారు. మరిన్ని అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు.

## గ్రామ అభివృద్ధికి కృషి

**మునగాల ,జనవరి 6, ప్రభాతవార్త :**

కృష్ణా నగర్ లో గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామంలోని పరిసర ప్రాంతాలను డోజర్ తో పనుల ను సర్పంచ్ బేతం లలిత రామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో దోమల నివారణ కోసం ఫాగింగ్ చేస్తున్నట్లు తెలిపారు. మౌలిక వసతులు కల్పనతో పాటు పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనుల నిర్వహణ కు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

## రోడ్డు భద్రత పై అవగాహన

**కోదాడ టౌన్ జనవరి 6 ప్రభాతవార్త**

రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక గ్లోబల్ గ్లామర హై స్కూల్ నందు మంగళవారం నిర్వహించారు. కోదాడ సివిల్ జడ్జి భవ్య విద్యార్థు ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు విధిగా రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించాలన్నారు. విద్యార్థులు విద్యపై దృష్టి సారించి వాహనాల నడపడాలపై ఆసక్తిని పెంచుకోవద్దని సూచించారు. దేశవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాలు కోల్పోవడంతో అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నిర్దేశించిన ప్రమాణాలతో నిబంధనల మేరకు వాహనాన్ని నడిపినట్లు అయితే ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం తక్కువ అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, కోదాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య,పాఠశాల ప్రిన్సిపల్ జగన్మోహన్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## సర్పంచ్లై సన్మానం చేసిన

**అనంతగిరి జనవరి 06 ప్రభాత వార్త:**

వాయిల సింగవరం గ్రామంలో ఉపాధి హామీ కూలీలు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నందిగామ శ్రీనివాసులును మంగళవారం ఘనంగా సన్మానించారు. గామంలో గత 20 సంవత్సరాలుగా ఫీల్డ్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించి సర్పంచ్ గా శ్రీనివాసులు విజయాన్ని సాధించడం పై కూలీలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బుర్ర వెంకటేశ్వర్లు, కంటు వేణు,కొల్లు సుబ్బారావు,బుర్ర వీరబాబు,గడ్డం వీరబాబు, హనుమంతు ధనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి

**నడిగూడెం, జనవరి 6, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో గల కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులుగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజులు తెలిపారు. మంగళవారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన వారిని ఉపాధ్యాయులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన అవసరాలను గుర్తించి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. ఈ పాఠశాలలో చదువుకొని సర్పంచ్ ఉప సర్పంచ్ గా ఎన్నికై పాఠశాలలో ఉపాధ్యాయులతో సన్మానం పొందటం ఎంతో ఆనందంగా ఉందని,పాఠశాల పూర్వ విద్యార్థులుగా గర్విస్తున్నామన్నారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు శ్రీదేవి, షేక్ మేరాజుద్దీన్, ఎండి మౌలానా, కత్తి వెంకటేశ్వర్లు, వి ఎల్ ఎన్ చారి, బి వెంకటేశ్వర్లు, కే అహల్య దేవి, ఆర్ నర్సిరెడ్డి, జె నవీన్,వేపూరి పర్వతాలు, పాఠశాల సిబ్బంది సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

179వ అన్న ప్రసాద వితరణ కోదాడ టౌన్ జనవరి 6 ప్రభాతవార్త స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోని అభయాంజనేయ స్వామి వారిసన్నిధిలో మంగళవారం 179వ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెనుగొండ అప్పారావు దంపతుల సహకారంతో 360 మంది భక్తులకు స్వామివారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డి హనుమంతరావు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మాక్ పార్లమెంట్ నిర్వహణ



**కోదాడ టౌన్ జనవరి 6 ప్రభాతవార్త**

స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో మంగళవారం పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మండల విద్యాధికారి సలీం షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థుల ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ నిర్వహించడం అభినంద నియమన్నారు. ఈ తరహా కార్యక్రమాల నిర్వహణ ద్వారా విద్యార్థులకు చట్టసభలపై అవగాహన కలుగుతుందన్నారు.. పార్లమెంటు తరహా విద్యార్థులు చేసిన విధానం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి లింగయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## 179వ అన్న ప్రసాద వితరణ

**కోదాడ టౌన్ జనవరి 6 ప్రభాతవార్త**



స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోని అభయాంజనేయ స్వామి వారిసన్నిధిలో మంగళవారం 179వ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెనుగొండ అప్పారావు దంపతుల సహకారంతో 360 మంది భక్తులకు స్వామివారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డి హనుమంతరావు, మోహన్ రావు పాల్గొన్నారు.




## విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

**నడిగూడెం, జనవరి 6, ప్రభాతవార్త**



:మండలంలోని పలు పాఠశాలలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.నడిగూడెం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి పాఠశాలలోని మధ్యాహ్న భోజనం ఏ విధంగా ఉంది. అని తెలుసుకొని సూచనలు ఇచ్చారు. నడిగూడెంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. కస్తూరిబాయ్ (కేజీబీవీ) పాఠశాలలో హాస్టల్ గదులను తరగతి గదులను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకమైన తరగతులు నిర్వహించి స్టడీ అవర్స్ ను నిర్వహించాలని చెప్పారు. బృందావనపురం, వేణుగోపాలపురం పాఠశాలలను సందర్శించి విద్యార్థులు ప్రగతి ఏ విధంగా ఉందో పరిశీలించారు. బృందావనపురంలోని భవిత సెంటర్ ను సందర్శించారు. చివరిగా మండల కేంద్రంలోని మండల విద్యావనల కేంద్రాన్ని సందర్శించి మండలంలోని అన్ని పాఠశాల లకు రిపోర్ట్స్ పంపి సకాలంలో సమాచారాన్ని జిల్లా కేంద్రానికి చేరవేయాలని సూచించి వివిధ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి ఉపేందర్ రావు, సిఆర్పిలు నందిగామ రామారావు, బంధారపు గోవర్ధన్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నాగరాజు, కంప్యూటర్ ఆపరేటర్ రాజశేఖర్ రెడ్డి, మెసెంజర్ అంజన్ పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన



**నడిగూడెం, జనవరి 6, ప్రభాతవార్త:**

స్థానిక నడిగూడెం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో మంగళవారం పీ.ఎం శ్రీ పథకంలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధానవక్తగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న డాక్టర్. షేక్ జాన్ పాషా ఆర్థిక అక్షరపై విద్యార్థినులకు పూర్తి అవగాహన కల్పించారు.ఆర్థిక అక్షరాస్యతలోని ద్రవ్య ఆవిర్భావం, పరిణామక్రమం, వివిధ దేశాల కరెన్సీలు,బడ్జెట్ పొదుపు,బ్యాంకింగ్,రుణ క్రెడిట్ నిర్వహణ, పెట్టుబడులు,పన్నులు భీమా,వివిధ సంస్థల భాగస్వామ్యం,మోసాల బారిన పడకుండా డిజిటల్ భద్రత తదితర విషయాల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయ శ్రీ, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 10 నుంచి టిసీసీ పరీక్షలు

**నడిగూడెం, జనవరి 6, ప్రభాతవార్త**

: ఈనెల 10 నుంచి 13 వరకు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్స్(టిసిసి) పరీక్షలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. టిసిసి పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు హాల్ టికెట్లను వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో నాలుగు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. టైలరింగ్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు కుట్టుమిషన్లు తెచ్చుకోవాలని కోరారు. డ్రాయింగ్ లోయర్, హయ్యర్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ పరీక్షలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**త్రిపురారం, జనవరి 6. ప్రభాతవార్త:**
గ్రామాలలో నెలకొన్న విద్యుత్ సమస్యల పరిష్కారంతోపాటు అన్ని రకాల వినియోగదారులకు మెరుగైన,నాణ్యమైన విద్యుత్ సేవలందిస్తామని విద్యుత్ ఏఈ అ డావత్ బాలు తెలిపారు. విద్యుత్ అధికారుల ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచి రా యి నబోయిన పుల్లయ్య, ఉప సర్పంచ్ కలకొండ శేఖర్ వార్డు సభ్యులతో కలిసి మంగళవారం మండలంలోని బొర్రాయిపాలెం గ్రామంలో చేపట్టిన కార్యక్రమంలో గ్రామంలో గల విద్యుత్ నియంత్రికల పరిశీలన, వాటి చుట్టూ ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు ఏబీ స్విచ్లు, లూజ్ లైన్ల బిగింపు, శిథిలావస్థలో ఉన్న స్తంభాల తొలగింపు, అవసరం ఉన్నచోట అంతర్గత స్తంభాల ఏర్పాటు, లో వోల్టేజ్ సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలతో పాటు పలు సమస్యలను గుర్తించిన అధికారులు చేపట్టవలసిన పనులకు అవసరమైన ప్రతిపాదన సిద్ధం చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.



అనధికారిక విద్యుత్ సౌర్యాన్ని నియంత్రించేందుకు ప్రజా భాగస్వామ్యంతో సహకరించాలని వినియోగదారుల సేవకే ప్రధమ ప్రాధాన్యతనిస్తూ సేవలందిస్తామన్నారు. గృహ, వాణిజ్య, వ్యాపార వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి విద్యుత్ సిబ్బందికి అధికారులకు సహకరించాలన్నారు.

## మౌలిక వసతుల కల్పనే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి**

**గుర్రంపోడు, జనవరి 6, ప్రభాతవార్త:**
గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి, పిట్టలగూడెం గ్రామ సర్పంచ్ సూదిని సునీత అన్నారు. మంగళవారం మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనారిటీ బాలుర గురుకుల కళాశాలలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నిధులతో బోర్ వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీ కళాశాలలో నెలకొన్న నీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి బోరు మంజూరు చేయించడం జరిగిందన్నారు. గ్రామంలో అన్ని వసతులు ఏర్పాటుకు కృషి



చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మహమ్మద్ ఫారూక్,ఉప సర్పంచ్ మారపాక అంబేద్కర్, వార్డ్ మెంబర్స్ పాలడుగు పవన్, పాలడుగు సైదమ్మ శేఖర్,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మర్రెడ్డి యాదగిరి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరెడ్డి నరేందర్ రెడ్డి, పులకరం యాదగిరి, బొల్లం సత్యనారాయణ, పోలే దుర్గాప్రసాద్, బొల్లం కృష్ణ, కొప్పోజూ శంకరాచారి, కట్ట చిరంజీవి, బొల్లం పుల్లయ్య పాల్గొన్నారు.

## పిట్టలగూడెం ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**గుర్రంపోడు, జనవరి 6,ప్రభాతవార్త:**
మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో మంగళవారం 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ సూదిని సునీత జగదీశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం ఈ చీరలను అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక అంబేడ్కర్, పంచాయతీ కార్యదర్శి జగదీష్, మరెడ్డి యాదగిరి రెడ్డి, యోగేందర్ రెడ్డి, కట్ట నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా పంపిణీ

**..హాలియా, ప్రభాతవార్త, జనవరి 6**



పిఏసిఎస్ కొత్తపల్లి, మండలంలోని ఇతర ప్రైవేట్ డీలర్ల వద్ద నుండి 50 టన్నుల యూరియాను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడిఏ సరిత మాట్లాడుతూ రైతులు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా బుక్ చేసుకుని వారు సెలెక్ట్ చేసుకున్నటువంటి డీలర్ల వద్దకు వచ్చి తీసుకెళ్లారు. యాప్ ద్వారా యూరియా పంపిణీ చేయడం వల్ల ఎటువంటి తారతమ్యాలకు తావు లేకుండా, కృత్రిమ కొరతాను అరికట్టడానికి మధ్య దళారుల యొక్క ప్రమేయం లేకుండా రైతులకు పంపిణీ చేయవచ్చు అన్నారు. అదేవిధంగా అవగాహన లేని రైతులకు కూడా మండల వ్యవసాయ శాఖ తరపున రైతులకు యాపు వినియోగం గురించి అవగాహన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి పంపిణీ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లీ.వెంకన్న, వ్యవసాయ విస్తీర్ణ అధికారి నాగయ్య, శితిదిళీ సిబ్బంది , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఆకాంక్ష హై స్కూల్ విద్యార్థి ఎంపి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 6:**



నవంబర్ నెలలో ఖమ్మం జిల్లా బయ్యారం లో 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలలో హాలియా మున్సిపాలిటీ లోని అంశా హై స్కూల్ విద్యార్థి ఏ.భాను ప్రకాష్ ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టులో ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టు తరపున జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఎంపికైన విద్యార్థి ఈ నెల 7,8,9,10,11 తేదీలలో తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా బయ్యారం లో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో తెలంగాణ జట్టు తరఫున ఉత్తమ ప్రతిభ కనబరచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోదాల రవీందర్, కరస్పాండెంట్ మేడపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీనుబాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎండి.కరీం , వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## గొర్రెలకు ఉచిత మందుల పంపిణీ

**హాలియా,ప్రభాతవార్త, జనవరి 6:**



అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో గొర్రెలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమాన్ని పశువుల డాక్టర్ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడవల్లి వంశీకృష్ణారెడ్డి హాజరై రైతులకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ పిఎస్ఎస్ డైరెక్టర్ నల్లబోతు వెంకటయ్య యాదవ్, ఉప సర్పంచ్ సర్వర్, వార్డ్ మెంబర్లు అనుముల మహేష్, మర్రి మహేష్ యాదవ్ , నల్లబోతు అంజనేయులు యాదవ్ , రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నాగార్జున సాగర్ వార్త

## అంద కళాకారులకు ఆర్థిక సహాయం.



**త్రిపురారం,జనవరి 6. ప్రభాతవార్త:.**
హైదరాబాదు నుండి హార్ట్ బీట్ ఫౌండేషన్ వారు గత నెల 31న స్థానిక లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో నిర్వహించిన సంగీత విభావరి కార్యక్రమంలో పాల్గొన్న అంద కళాకారుల సహాయార్థం పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం రూ 30,000/ల ఆర్థిక సాయం అందజేసినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కందిమళ్ళ దామోదర్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ అంద కళాకారులను ప్రోత్సహించేందుకు తమ పాఠశాల తరపున పాఠశాలలోనే విరాళాలు సేకరించి వారికి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు మహేష్, వెంకట్,మొహీనుద్దీన్, సైదులు, నాగరాజు, పరమేష్ తదితరులున్నారు

## పొట్టే వాని తండా ప్రాథమిక పాఠశాల తనిఖీ చేసిన ఎంపీడీవో



**పెద్దవూర జనవరి 6 ప్రభాతవార్త**
మండల పరిధిలోని పొట్టే వాని తండా ప్రాథమిక పాఠశాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారిని శ్రీమతి ఉమాదేవి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు అలాగే మధ్యాహ్న భోజన మెనూ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని, ఇలాగే పాఠశాల నిర్వహణ చేయాలని అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇరుమాది పాపి రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీమతి గంగమ్మ, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన

**పెద్దవూర జనవరి 6 ప్రభాత వార్త**
గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికై, ఐటీడీఏ ములుగు జిల్లాలో నిర్వహించబోతున్న క్రీడా పోటీలకు హాజరవుతున్నటువంటి పెద్దవూర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మనీ, వాసు, ఈశ్వర్ నరేందర్, శివ ,రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడానికి శిక్షణను ఇచ్చినటువంటి పీఈటి రామయ్యకు అశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో హెచ్ఎం, డి, బాలాజీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ కొల్లు బాలకృష్ణ, గణిత ఉపాధ్యాయుడు కున్ రెడ్డి రాంరెడ్డి వసతి గృహ సిబ్బంది ఉన్నారు

## రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి

చండూరు, జనవరి6, ప్రభాతవార్త:

రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని ఎస్.ఐ. నర్సింగ్ వెంకన్నగౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థులతో సమావేశం నిర్వహించారు, రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని అన్నారు. వాహనాలలో ప్రయాణించినప్పుడు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు, .పిల్లలు రోడ్డుపైన వెళ్లేటప్పుడు, సైకిల్ తొక్కేటప్పుడు తగు జాగ్రత్త తీసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ అర్థం చేసుకోవాలని, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

చింతపల్లి, జనవరి6, ప్రభాతవార్త:

ప్రతి ఒక్కరు ముత్యాలమ్మ తల్లి అనుగ్రహం పొందాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తీదేడు గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సందె మల్లమ్మ నిరంజన్, వార్డు సభ్యులు బొడ్డు పార్వతమ్మయాదగిర్ది, సిమర్ల శ్రీను యాదవ్, మోర కిరణ్, జూలూరి శ్రీధర్, వీరమల్ల జగదీష్, సందె యేసు, వీరమల్ల వెంకటయ్య, ఉడుత వెంకటయ్య, సందె శంకర్, సందె శ్రీశైలం, ఆమనూరి కుమార్, సందె అనిల్, ఆమనూరి లింగస్వామి, వంకేశ్వరం సుధాకర్, సందె రామలింగం పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు తప్పక పాటించాలి

చింతపల్లి, జనవరి6, ప్రభాతవార్త:

వాహనదారులు రోడ్డు భద్రతా నియమ నిబంధనలు తప్పక పాటించాలని ఎస్ ఐ ముత్యాల రామూర్తి అన్నారు. మంగళవారం మాల్ వెంకటేశ్వరనగర్‌వద్ద నో హెల్మెట్, నో పెట్రోల్ పై అవగాహన నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి తలకు తీవ్ర గాయాలై అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారుమండలంలోని అన్ని పెట్రోల్‌బంక్ యజమానులతో పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. హెల్మెట్ ధరించిన ద్విచక్ర వాహనదారులకే పెట్రోల్ అందించే విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని సూచించినట్లు తెలిపారు. విద్యార్థులకు, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను తెలియజేశారు. పిల్లలు రోడ్డు మీద నడిచేటప్పుడు, సైకిల్ తొక్కేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని, .రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఉద్యమకారుల మహాసభను విజయవంతం చేయండి

చింతపల్లి, జనవరి6, ప్రభాతవార్త:

10న సూర్యాపేట జిల్లాలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల మహాసభను విజయవంతం చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు బావండ్లపల్లి చెన్నయ్య అన్నారు. మంగళవారం మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం విద్యార్థి ఉద్యమాలు, అమరుల త్యాగాలతోని సాధ్యమైందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో త్యాగాలు చేసినటువంటి నాయకత్వానికి ఎలాంటి గుర్తింపు లేనందున రాబోయే రోజుల్లో తెలంగాణ ఉద్యమకారులకు ఆత్మగౌరవాన్ని కాపాడుకునే విధంగా గుర్తింపునిచ్చి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ పైన జరగబోయే సభను ప్రజలు విద్యార్థులు మేధావులు వచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. మండలం నుండి పెద్ద ఎత్తున తరలి వెళ్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీనమోని సాయికుమార్, నక్క నరసింహ, నల్ల రాజు, నక్క కొండల్, జనుకుంట్ల నాగరాజు, నల్ల కృష్ణ, రవి, మున్నా, తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందు వేయించాలి

కొండమల్లేపల్లి, జనవరి6, ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండలం గుర్రపుతండ గ్రామపంచాయతీ పస్నితండ గ్రామంలో మంగళవారం పశువైద్య, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రపుతండా సర్పంచ్ రామావత్ సేవా నాయక్ మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ గారి సూచన మేరకు గ్రామపంచాయతీలోని మూడు తండాలలో నట్టాల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందు వేయించాలని సూచించారు. గొర్రెలు, మేకల కాపరులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర పద్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పెద్ద సత్తయ్య మృతి



మర్రిగూడ జనవరి 06 ప్రభాతవా

కొట్టాల గ్రామానికి చెందిన నిరుపేద వ్యక్తి గంట పెద్ద సత్తయ్య అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ సందర్భంగా కొట్టాల గ్రామపంచాయతీ సర్పంచ్ కల్లెట్ల లింగయ్య సాగర్ తన వంతు సహాయంగా రూ.4,000 అందజేశారు. అలాగే గ్రామంలోని వార్డు సభ్యులు, నాయకులు కలిసి మరో రూ.6,000 సమకూర్చి మొత్తం రూ.10,000లను మృతుని భార్యకు గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. గ్రామస్తులు కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మేతరి యాదయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ గంట మల్లేష్ సాగర్, మాజీ సర్పంచ్ గంట కృష్ణ సాగర్, కల్లెట్ల శంకరయ్య సాగర్, గంట శంకర్ సాగర్ తదితరులు పాల్గొని కుటుంబానికి సానుభూతి తెలిపారు. గ్రామస్థులు కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



మర్రిగూడ జనవరి 06 ప్రభాతవా

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని దామెర భీమనపల్లి గ్రామ సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలపై చర్చించగా, గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే సానుకూల స్పందన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తెలిపారు.

## సహజసిద్ధ పద్ధతులతో భూసారం పెరుగుతుంది..

కోదాడ, జనవరి 6, ప్రభాతవార్త:



సహజ సిద్ధ పద్ధతులతో భూసారంపెరుగుతుందని వ్యవసాయ సామాజిక కార్యకర్త, కిసాన్ సేవా రత్న డాక్టర్ మెలుగూరి గోపయ్య తెలిపారు. మంగళవారం ఆయన స్వచ్ఛందంగా చేపట్టిన ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్రలో భాగంగా మండల పరిధిలోని భీక్యతండా, రామలక్ష్మిపురం, ఎర్రవరం, గణపవరం, తొగర్రాయి, గుడిబండ గ్రామాలలో ప్రకృతి వ్యవసాయం పై అవగాహన కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం వాతావరణం మార్పులు చోటు చేసుకోవడం తో వరిలో పలు రకాల పురుగులు, తెగుళ్లు ఆశిస్తున్నాయన్నారు. వాటి నివారణకు రసాయన పురుగు మందులు వాడకుండా మనకు అందుబాటులో ఉన్న వేప ఆకులతో నీమస్త్రం, తూటికాడ, ఆవు, మూత్రం పేడ ద్రావణం, కాషాయలు వాడి సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. అలాగే నేల సారం పెరగాలంటే జీవామృతం వాడాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం అర ఎకరంలో ప్రకృతి వ్యవసాయం చేయాలన్నారు. మనతో పాటు మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి వ్యవసాయమే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు అమరగాని లక్ష్మయ్య, కొండా దనమూర్తి, వట్టికూటి గురవయ్య, గూడెపు నాగేశ్వరావు, రాపోలు సాయన్న, కంపెసాటి సతీష్, అమరగాని పెద్దులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త



## యువతతోనే అభివృద్ధి సాధ్యం



కొండమల్లేపల్లి, ,ప్రభాతవార్త:

యువత సన్మార్గంలో నడిచినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. సోమవారం స్థానిక శ్రీక్రాంతి జూనియం, డిగ్రీ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడపరాదని, వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరించాలని, అదే విధంగా తమ వెంట లైసెన్స్, ఆర్సి, తదితర ధృవపత్రాలను తెచ్చుకోవాలని తెలిపారు. జగత్‌లో ప్రాణానికి మిన్న ఏమీ లేదని, వాహనాలు నడిపేటప్పుడు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీ క్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటూరు ఆంజనేయులు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ల అశోక్, ఏఎో ఎర్రమాద గోవర్ధన్‌రెడ్డి, అధ్యాపకులు చిన్నానాయక్, శేఖర్, నాగయ్య, నరేంద్రచారి, వెంకటేశ్వర్లు, స్నేహ, లిఖిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ నూతన సంవత్సరం డైరీ, వాల్ క్యాలెండర్ ఆవిష్కర



మర్రిగూడ /గట్టుప్పల్:జనవరి 06 ప్రభాతఎ

గట్టుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సరం డైరీ, వాల్ క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్‌లను ఘట్టుప్పల్ మండల విద్యాధికారిణి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు జె. అమృత దేవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ ఘట్టుప్పల్ మండల అధ్యక్షులు డి. రామకృష్ణ మాట్లాడుతూ, టీఎస్ యుటిఎఫ్ అధ్యయనం–అధ్యాపనం, సామాజిక స్పృహతో ముందుకు సాగుతూ విద్యార్థుల అభ్యున్నతికి, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ సంఘమని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తూ ముందుండే సంఘం టీఎస్ యుటిఎఫ్ అని పేర్కొన్నారు. టీఎస్ యుటిఎఫ్ వాల్ క్యాలెండర్ ఎంతో ఆకర్షణీయంగా ఉండటంతో పాటు, ప్రభుత్వ సాధారణ, ఐచ్ఛిక సెలవుల వివరాలు పొందుపరచడం వల్ల ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అలాగే టీఎస్ యుటిఎఫ్ డైరీలో విద్యా సంబంధిత అంశాలు, అన్ని యాజమాన్యాల వివరాలు, ఉపాధ్యాయుల సర్వీస్ అంశాలు, ప్రభుత్వ జీఓలకు సంబంధించిన ముఖ్య సమాచారం పొందుపరిచినట్లు తెలిపారు. ఈ డైరీ ఉపాధ్యాయులకు దైనందిన కార్యాచరణలో మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఘట్టుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి బూరుగు వెంకటేశ్వర్లు, మండల కుటుంబ సంక్షేమ నిధి కన్వీనర్ బి. పురుషోత్తం రాజు, జె. పార్వతమ్మ, జ్యోతిబాల, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## మండలాన్ని జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

### మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా భరత్





**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 06** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం లో సహకారంతో నార్కెట్పల్లి మండలాన్ని జిల్లాలోని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి తన వంతు పూర్తి కృషి చేస్తానని నార్కట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ అన్నారు. మంగళ వారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నార్కట్పల్లి మండల సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడిగా నార్కట్ పల్లి సర్పంచ్ జేరిపోతుల భరత్ ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక పట్ల మండలంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు మరియు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవయే లక్ష్యం: సర్పంచుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం గళమెత్తుతూ, మండల అభివృద్ధికి తనదైన శైలిలో దిశానిర్దేశం చేస్తారని భరత్ పై అందరూ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. మండలానికి నూతన జవజీవాలు: ఆయన నాయకత్వంలో నార్కట్పల్లి మండలం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని, మండల వ్యవస్థకు ఆయన ఎన్నిక మరింత బలాన్ని చేకూరుస్తుందని ప్రజా ప్రతినిధులు, స్థానికులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు. భరత్ ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజీ అధ్యక్షుడు సట్టు సత్తయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిని మరియు అన్ని గ్రామాల సర్పంచ్లను శాలువాలు మరియు పూలమాలలతో ఘనంగా సన్మానించి మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరు సమన్వయంతో కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.




## చంద్రయ్య మృతదేహానికి సర్పంచ్ సుందర్ ఘన నివాళి

**చిట్యాల రూరల్, జనవరి 06, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామపంచాయతీ పరిధిలోని మొర్సు గూడెంకు చెందిన బొడిగె చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి చంద్రయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. చంద్రయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. నివాళులర్పించిన వారిలో ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు, వార్డు సభ్యురాలు వలిగొండ కవిత సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## బాకీ కార్డులంటూ బిఆర్ఎస్ అసత్య ప్రచారాలు

**చిట్యాల, జనవరి 6, ప్రభాతవార్త**



బాకీ కార్డులంటూ బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చిట్యాల మున్సిపాల్టీలో అసత్య ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం జరిగిన సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్ లు మాట్లాడుతూ మున్సిపాలిటీ లో జనావాసాల మధ్యలో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసిన మీరే ఈ రోజు డంపింగ్ యార్డు పై రాజకీయం చేయడం తగదన్నారు. మీ పరిపాలన నచ్చిక నే ప్రజలు అసెంబ్లీ ఎన్నికలలో ఓడించి ఇంట్లో కూర్చో బెట్టారని అన్నారు. ఈ సమావేశంలో కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగొని ఆంజనేయులు గౌడ్, ఎద్దులపురి కృష్ణ, ఏర్పుల పరమేష్, కుక్కల మోహన్, జిట్టా రవి తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరును తొలగించడం సిగ్గు చేటు..

**డిండి, జనవరి 6, ప్రభాతవార్త,**



పేదల సంక్షేమం కోసం ప్రజల అవసరాలకనుగుణంగా ప్రజలు తమ గ్రామాల్లోనే వ్యవసాయ భూముల్లో పనిచేసుకొని ఉపాధి పొందేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బీజేపీ నరేంద్ర మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించడం సబబు కాదని కాంగ్రెస్ డిండి పట్టణ మాజీ అధ్యక్షులు మూడావత్ మల్లేష్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన డిండిలో విలేకరులతో మాట్లాడుతూ రాజకీయాల్లో కక్ష సాధింపు చర్యలు సరికాదని, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడి స్వాతంత్ర్యం రావడానికి ప్రధాన కారణమైన గాంధీ పేరును తొలగించడం సిగ్గు చేటన్నారు. తక్షణమే గాంధీ పేరు తొలగింపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కలమ్మ మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి

**చిట్యాల రూరల్ జనవరి 06, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని వనిపాకల గ్రామానికి చెందిన ఉప్పునూతల కలమ్మ మృతి చెందగా మంగళవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట మేడి ఉపేందర్ తదితరులు ఉన్నారు.

## ఎంజీయూ డిగ్రీ I, 3, 5 సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 06** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ 1, 3, 5 సెమిస్టర్ పరీక్ష ఫలితాలను ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వహణ ప్రణాళిక సంద ర్భంగా మూల్యాంకనం సైతం పారదర్శకంగా నిర్వహించి ఆదర్శంగా నిలవాలన్నారు. డిగ్రీ మొదటి సెమిస్టర్ లో 8295 మంది విద్యార్థులు హాజరుకాగా 1806 మంది (21.77 ), మూడవ సెమిస్టర్ లో ఐదు ఎనిమిది మూడు నాలుగు మందికి గాను 1569 (26.89 ), ఐదవ సెమిస్టర్ లో 5586 మందికి గాను 2109 మందిరి (37.76 ) ఉత్తీర్ణత సాధించినట్లు సి ఓ ఈ డా ఉపేందర్ రెడ్డి తెలిపారు. రీవాల్యూయేషన్ కొరకు జనవరి 22వ తారీకు లోపు, ప్రతి సబ్జెక్టుకు రెండువందల రూపాయల రుసుము చెల్లించ వచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, సి ఓ ఈ ఉపేందర్ రెడ్డి, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి, అధికారులు డా లక్ష్మి ప్రభ, డా కళ్యాణి, డా ప్రవళిక, డా బిక్షమయ్య పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డిగూడెం గ్రామాన్ని మండలానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం...

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 06**



నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలంలోని 29 గ్రామపంచాయతీలలో ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీని అందరికీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి అందరం కలిసి కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ ఎల్లందుల లింగస్వామి అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో సర్పంచ్, పాలకమండలి సభ్యులు కలిసి ఉదయం ఆరు గంటల నుండి అన్ని వార్డుల్లో పర్యటించి డ్రైనేజ్, సమస్యలని తెలుసుకొని దగ్గరుండి బాగు చేయించారు. అదేవిధంగా చెత్తాచెదారాలను తొలగించి పరిశుభ్రం చేయించారు. కొత్త ట్రాన్స్ఫారం కొరకు చర్చలు నడిపి స్థల సేకరణ వంటి విషయాలపై మాట్లాడారు. ఎల్లారెడ్డిగూడెం గ్రామాన్ని అభివృద్ధి వైపుగా అన్ని రంగాలలో కృషి చేస్తూ మండలానికి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, శాసనసభ్యులు వేముల వీరేశం, జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజల సహకారంతో కృషి చేస్తానని సర్పంచ్ లింగస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**డిండి, జనవరి 6, ప్రభాత వార్త,** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నూతన సంవత్సరం 2026 డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం డిండి మండల విద్యాధికారి గోప్యానాయక్ చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామారావు, ప్రధాన కార్యదర్శి ఎన్.పవన్, ఉపాధ్యక్షులు సుజాత, కోశాధికారి రాంబాబు, సీనియర్ నాయకులు తిరుపతయ్య, కమల, సృజల, సరిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించి, పిఆర్సి, తక్షణమే పెండింగ్లో ఉన్న డి.ఏ.లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# హాస్పిటల్లో చికిత్స పొందుతున్న హేమశ్రీని పరామర్శించిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**నల్గొండ టౌన్ జనవరి 06, ప్రభాత వార్త:**
నల్గొండ జిల్లా కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్లో ఉంటూ బి ఎస్ సి, బి జెడ్ సి చదువుతున్న హేమశ్రీ అనారోగ్య కారణాలతో యాసిడ్ తాగి నల్గొండ జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆస్పత్రికి వెళ్లి హేమశ్రీని పరామర్శించారు. అమ్మాయి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ల ద్వారా అడిగి తెలుసుకోవడమే కాకుండా, విద్యార్థినితో మాట్లాడి ధైర్యంగా ఉండాలని చెప్పారు. విద్యార్థిని తండ్రి వై. వెంకటేశ్వర్లు తో కలెక్టర్ మాట్లాడుతూ.. సంఘటన జరగడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హేమశ్రీ తండ్రి తన కూతురుకు మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్ పంపించాలని కోరగా, జిల్లా కలెక్టర్ తక్షణమే నిమ్స్ వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ పంపించేందుకు ఏర్పాటు చేశారు. కాగా నల్గొండ జిల్లా అనుముల మండలం, హాజారిగూడెం కు చెందిన వై. హేమశ్రీ నల్గొండ పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ, బీజెడ్ సి రెండవ సంవత్సరం చదువుతుండగా, నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల బి హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న హేమశ్రీ సోమవారం ఉదయం అనారోగ్య కారణంతో యాసిడ్ తీసుకోగా గమనించిన తోటి విద్యార్థుల సమాచారంతో హేమశ్రీని ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిసింది. జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జిజిహెచ్ సూపరింటిండెంట్ నేత నరసింహారావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ తదితరులు ఉన్నారు.



# మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణను పూర్తి పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 6** మంగళవారం ఆయన కలెక్టరేట్ సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల పై మున్సిపల్ కమిషనర్లతో మున్సి పల్ ఎన్నికలపై సంసిద్ధత సమావేశం నిర్వహించారు. మున్సిపల్ ఓటరు జాబితా పై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని, ఇందుకుగాను వార్డుల వారిగా ప్రచురించిన ముసాయిదా ఓటరు జాబితాను పునః పరిశీలన చేసి పారదర్శక జాబితాను రూపొందించాలని ఆదేశించారు. ముఖ్యంగా ఒక కాలనీలో ఉండే ఓట్లు రెండు,మూడు వార్డుల్లో విభజించినచోట జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో ప్రముఖుల పేర్లు తప్పిపోకుండా చూసుకోవాలన్నారు. ఓటరు జాబితాను పూర్తిగా పరిశీలించినట్లు ఈనెల 8న వెరిఫికేషన్ సమర్పించా లన్నారు. పోలింగ్ కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్లు, విద్యుత్తు, దివ్యంగ ఓటర్లు ఓటు వేసేందుకు ర్యాంపులు, వీల్ చైర్ వంటి కనీస మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి ,వీడియో వీవింగ్, ఆడిట్ వంటి టీములను ఏర్పాటు చేయాలని ,ఎన్నికలు జరిగే మున్సి పాలిటీలలో కమిషనర్లు డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను గుర్తించి నిర్ణయించాలని ,అలాగే పోలీస్ సహకారంతో సమస్యాత్మక అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. మాస్టర్ ట్రైనర్లను గుర్తించి సిబ్బంది శిక్షణ పొందే ఏర్పాటు చేయాలని ,బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ మెటీరియల్ తదితర అన్ని అంశాలను పరిశీలించాలని చెప్పారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు సయ్యద్ ముసాబ్ అహ్మద్, మల్లేశం, శ్రీనివాస్, రామదుర్గారెడ్డి, సుదర్శన్,దండు శ్రీనివాస్,ఎన్నికల విభాగం డిటి విజయ్,తదితరులు హాజరయ్యారు



# రేపటి నుంచి నో హెల్మెట్ - నో పెట్రోల్ నిబంధన అమలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,






**నల్గొండ. ప్రభాతవార్త .ప్రతినిధి జనవరి 6** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా తీసుకున్న నిర్ణయం మేరకు, రేపటి నుంచి (బుధవారం) నల్గొండ జిల్లా వ్యాప్తంగా"నో హెల్మెట్ – నో పెట్రోల్" నిబంధనను అమలు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నిర్ణయం ప్రకారం, జిల్లా పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో హెల్మెట్ ధరించకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ సరఫరా చేయరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంక్ నిర్వాహకులు, సిబ్బందికి ఈ నిబంధన అమలుపై స్పష్టమైన సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ కౌన్సిలింగ్ కార్యక్రమాలు కూడా నిర్వహించామని ఆయన పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులే అధికంగా ప్రాణాలు కోల్పోతున్నారని, ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల తల గాయాలు తీవ్రంగా మారి ప్రాణనష్టం సంభవిస్తున్న ఘటనలు ఎక్కువగా ఉన్నాయని,ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల ప్రాణాలను కాపాడడం ప్రధాన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన భద్రతతో పాటు కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించి మాత్రమే వాహనం నడపాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.ప్రజల సహకారం ఉంటేనే రోడ్డు భద్రత సాధ్యమవుతుందని, అందరూ చట్టాలను గౌరవిస్తూ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను తాము కాపాడుకోవాలని జిల్లా పోలీస్ శాఖ కోరింది.

# తిప్పర్తిలో అభివృద్ధి పనులకు స్థల పరిశీలన

### తాసిల్దార్ రామకృష్ణ

**జనవరి 6 ప్రభాతవార్త తిప్పర్తి** మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సినిమా ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ స్థలాలను మండల కేంద్రంలో తాసిల్దార్ రామకృష్ణ. సర్పంచ్ బద్దం రజిత సుధీర్ మంగళవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ గ్రామంలో నిర్మించనున్న. గోదాం డంపింగ్ యార్డ్. కమ్యూనిటీ హాల్స్. సంఘ బంధాల హాలు తదితర నిర్మాణ స్థలాలను గుర్తించామని త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో తిప్పర్తి మాజీ సర్పంచులు. గుండా సత్యనారాయణ. జాకటి మోష. రొట్టెల రమేష్. మాజీ ఎంపీటీసీలు. పల్లె ఎల్లయ్య. కిన్నెరా అంజయ్య. ఆదిమూలం ప్రశాంత్. జిల్లా మైనార్టీ నాయకులు మహ్మద్ బాబర్. బద్దం సైదులు. రఘువరన్ తదితరులు పాల్గొన్నారు






# నల్గొండ మున్సిపాలిటీకి కార్పొరేషన్ హోదా

### కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సంబరాలు

### సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం





**నల్గొండ టౌన్ జనవరి 06, ప్రభాతవార్త:** నల్గొండ మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా మారడంతో కాంగ్రెస్ శ్రేణులు క్లాక్ టవర్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచి బాణాసంచా కాల్చారు.పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...కార్పొరేషన్ హోదాతో నల్గొండ పట్టణం మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేయనుందన్నారు.అన్ని వ్యాపార వర్గాలకు కార్పొరేషన్ వల్ల పెద్దఎత్తున లాభాలు కలుగుతాయి న్నారు. పట్టణాభి వృద్ధికి ఇకపై ఎక్కువ నిధులు సమకూరనున్నాయని వెల్లడించారు. ఇప్పటికే మున్సిపాలిటీలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.రానున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో రెపరెపలాడేది కాంగ్రెస్ జెండానే అన్నారు.కార్పొరేషన్ హోదా కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అబ్బగోని రమేష్ గౌడ్ సహా మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నేతలు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# ప్రసన్నరాజ్ ను కలిసిన మండల నాయకులు

**కట్టంగూర్, జనవరి 6, ప్రభాతవార్త,**



నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్న రాజ్ కి నియోజకవర్గ కేంద్రంలో క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తెలియజేసిన నల్గొండ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుండాల మల్లేష్ గౌడ్ వీరితోపాటు ఈ కార్యక్రమంలో కట్టంగూరు మండల మాజీ అధ్యక్షులు ఊట్కూరు ఏడుకొండలు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యతాకుల సోమన్న, సోషల్ మీడియా ఇంచార్జి మండలం సతీష్ కుమార్, వరికుప్పల రమేష్ పాల్గొన్నారు.

# గుర్రపు డెక్క తొలగింపును ప్రారంభించిన బీఆర్ఎస్ నాయకులు

**బీబీనగర్, జనవరి 6 ప్రభాతవార్త**

:మండల పరిధిలోని చిన్న రావులపల్లి గ్రామ పరిధిలో గల కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, కంపచెట్లను ఆ గ్రామ సర్పంచ్ కొమిరె శ్రీకాంత్ సొంత నిధులతో చేపట్టిన పనులను యర్కల సుధాకర్ గౌడ్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి లు మంగళవారం ప్రారంభించారు. కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క కంప చెట్లు పేరుకుపోయి నీటి ప్రవాహం తగ్గడంతో రైతులు పడుతున్న ఇబ్బందులు గుర్తించి జెసిబి సహాయంతో పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ కొమిరె శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్ లు, సీనియర్ నాయకులు పిట్టల అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు బెజవాడ సతీష్, మాజీ అధ్యక్షులు కైరంకొండ ప్రభాకర్, మాజీ



ఉపసర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్, నాయకులు అంబేపు అనుమంతు, ఒడుకాల శివ, సారాజి యాదగిరి, తోకల శ్రీనివాస్, మద్దూరి నర్సింగరావు, బక్కన్న చంద్రయ్య, మద్దూరి కృష్ణమ్మ, నరేష్, జంగమ్మ, ఇంద్రమ్మ, గోదా వెంకటేష్, బెజ్జ శివకుమార్, ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కుటుంబంపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు డిమాండ్**

**బీబీనగర్, జనవరి 6 ప్రభాతవార్త**

:మండల పరిధిలోని జియాపల్లి తండా సర్పంచ్ గోవింద్ నాయక్ కుటుంబ సభ్యులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేశారని ఆరోపిస్తూ, దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షి ంచాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాసులు డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా ఎస్పీ అక్షాంష్ యాదవ్‌ను కలిసి విన్నవించడం జరిగింది, బాధ్యులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ తల్లిపై చెప్పులు, బీరు బాటిళ్లు విసిరి దాడి చేయడమే కాకుండా, ఓడిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బంధువులను పిలిపించుకుని సర్పంచ్ ఇంటిపై రాళ్లతో దాడి చేసి ఇల్లు ధ్వంసం చేశారని ఆరోపించారు. మాకు ఎమ్మెల్యే అండ ఉండగా మమ్మల్ని మీరు ఏం చేయలేరని దుర్భాషలాడుతూ రాళ్ళతో,



కత్తులతో దాడి చేశారని తెలిపారు.సంఘటన పై బీబీనగర్ పోలీసులు సరైన విచారణ చేపట్టకుండా, దాడికి గురై గాయాలపాలైన వారిపైనే కేసులు నమోదు చేయడం తీవ్ర అన్యాయమని విమర్శించారు. ఈ విషయాలన్నింటినీ జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్, సర్పంచ్ బద్దం అంజయ్య, నాయకులు పిట్టల అశోక్, గుదే శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేత

**రామన్నపేట, జనవరి 6 ప్రభాతవార్త**

లయన్స్ క్లబ్ ఆఫ్ రామన్నపేట ఆధ్వర్యంలో మండలంలోని ప్రైమరీ స్కూళ్లలోని విద్యార్థినీ విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ ను మంగళవారం క్లబ్ సభ్యులు అందించారు. మండలం కేంద్రంలోని హరిజనవాడ ప్రైమరీ స్కూలు, అలాగే నిదాన పెల్లి ప్రైమరీ స్కూలు, జనం పెల్లి ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ ను అందించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం, పండ్ల పంపిణీ ని చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు బోయ గాలయ్య మాట్లాడుతూ సామాజిక సేవ కోసమే లయన్స్ క్లబ్ ఏర్పడిందని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు విస్తృతంగా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి డాక్టర్ వనకంటి భాస్కరరావు, చాటర్ ప్రెసిడెంట్ యాపాల కృష్ణారెడ్డి, నూల సిద్ధప్ప, గుప్త నర్సి రెడ్డి,



బొడ్డు సురేందర్ రావు, నంద్యాల బిక్షం రెడ్డి, తాటికొండ సూర్యనారాయణ, బొడ్డు వెంకటేశం, బొడ్డు శంకరయ్య, జినుకల ప్రభాకర్, బొడ్డు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సబ్సిడీలపై రైతులకు అవగాహన కల్పించాలి

**భువనగిరి రూరల్ జనవరి 6 ప్రభాతవార్త:**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, తెలంగాణ రైతు జ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సహ విస్తరణ సంచాలకులు డాక్టర్ కె చంద్రశేఖర్, దక్షి ణ తెలంగాణ మండలం ప్రాంతీయ పరిశోధన స్థానం పాలెం సహ పరిశోధన సంచాలకులు డాక్టర్ కృష్ణ హజారె మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాల విత్తనాల బారిన పడకుండా స్వయంగా తామే విత్తన ఉత్పత్తి చేసుకొని అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. రైతులు ఏ ఏ సాంకేతిక పద్ధతులు అవలందించాలో రైతులతో చర్చించి సలహాలు,సూచనలు తెలియజేశారు.



నర్సరీ లైసెన్సు పొందే విధానం, ఆల్పామ్ సాగులో పాటించాల్సి న యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పి.వి రమణారెడ్డి,జిల్లా ఉద్యానవన, పట్టుశాఖ పరిశ్రమ అధికారి మాధవి, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ దేవ్ సింగ్, పశు వైద్య శాఖ నుండి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్, కమిటీ సభ్యులు రైతులు మందాడి సిద్ధారెడ్డి, కంచి మల్లయ్య, జీ కృష్ణారెడ్డి, ఎస్ ఎల్లయ్య,ఎస్ వెంకటమ్మ పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

**కట్టంగూర్, జనవరి 6, ప్రభాతవార్త,**

కట్టంగూర్ మండల కేంద్రంలో ప్రజా పాలన లో భాగంగా మంగళవారం విద్యుత్ డిపార్ట్మెంట్ ఏడీఇ సురేష్, ఏఈ హుసేన్, లైన్ మెన్లు రవి కుమార్, ముక్కాముల వెంకన్నలు కట్టంగూర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్ నీ మర్యాద పూర్వకగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను, లైన్ సమస్యలు, విరిగిన విద్యుత్ గురించి, అవసరమైన ట్రాన్స్ఫార్మర్ల గురించి విద్యుత్ శాఖ అధికారులకు వివరించారు. అదేవిధంగా గ్రామంలో ఎటువంటి విద్యుత్ సమస్య లు లేకుండా చూడాలని అధికారులను కోరారు. వారి వెంట వార్డు సభ్యులు, విద్యుత్ సిబ్బంది గోశిక ఉమాపతి, కోనేటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త

# ప్రైమరీ స్కూళ్లకు సర్పంచ్ న్యూట్రిషన్ ఫుడ్ ఏర్పాటు

**బీబీనగర్, జనవరి 6 ప్రభాతవార్త:**



మండలంలోని రాయరావుపేట గ్రామంలోని రెండు ప్రైమరీ స్కూల్లో విద్యార్థుల కోసం ఆ గ్రామ సర్పంచ్ బోర్ర రమేష్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ ఫుడ్ ఏర్పాటు కు సరుకులు అందజేశారు. పాఠశాలలో ప్రభుత్వం విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ అందిస్తున్న రోజులు మినహా మిగతా రోజుల్లో ఆ గ్రామ సర్పంచ్ బొర్ర రమేష్ తన సొంత నిధులతో విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించనున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రొంపి ఆనంద్, ఎర్రబెల్లి ప్రకాష్, నాయకులు రొంపి నరసింహ్మ, బండారి కుమార్, ముసిరిగాని నర్సింగరావు, రాపోలు రమేష్ ఎర్రబెల్లి మల్లేష్, కర్నూల కుమార్, బండారి బాలు, బండారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాకిటి సంజీవరెడ్డికి ఘనంగా సన్మానం



**బీబీనగర్, జనవరి 6 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య కార్యవర్గం సభ్యుడిగా నియామకమైన మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన మండల ప్రాథమిక సహకార పరపతి సంఘం మాజీ చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి కి మంగళవారం పడమటి సోమారం గ్రామానికి చెందిన నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పడమటి సోమారం ఆలయ కమిటీ మాజీ చైర్మన్ లు ఆల్వ వీరారెడ్డి, ఎర్రబోతు శ్రీనివాసరావు, వాకిటి యాదిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలేటి రాం కొండల్, కుంభం సుభాష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవి లత**

**భువనగిరి రూరల్ జనవరి 6 ప్రభాతవార్త**

: జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యదర్శి వి.మాధవి లత మంగళవారం బీమల కొండూరులోని బెజ్జాల లక్ష్మయ్య ఫౌండేషన్ వయోవృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలో ఉన్న వయోవృద్ధులతో మాట్లాడారు. నిర్వాహకులు అందిస్తున్న వసతులపై సమీక్షి ంచి వారికి కావలసిన న్యాయ సలహాలు తెలియజేశారు. వయోవృద్ధులు ఒంటరి వారు కాదని వారికి సంక్షేమ చట్టం ప్రకారం హక్కులు కల్పించబడ్డాయని వసతి గృహాల్లో ఉన్న వయోవృద్ధులపై వారి కొడుకులు,కుమార్తెలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, బాధ్యతతో వారికి కావలసిన అవసరాలను తీర్చాలని కోరారు.ఆశ్రమంలో సరియైన వసతులు నిర్వహించాలని లేనిచో న్యాయపరమైన ఇబ్బందులు తప్పవని నిర్వాహకులను హెచ్చరించారు.



## జీవాలలో నట్టల నివారణకు మందుల పంపిణీ

మాడుగులపల్లి, జనవరి 06(ప్రభాత వార్త

తెలంగాణ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో, పశువులలో వ్యాధుల నివారణకు, జీవాలలో నట్టల నివారణకు చేపట్టిన ప్రత్యేక టీకాల కార్యక్రమం లో, మంగళవారం మండలంలోని కుక్కడం గ్రామంలో మండల పశు వైద్యాధికారి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నట్టల నివారణకు టీకాల కార్యక్రమం లో సర్పంచ్ ప్రసన్న రాబర్ట్ లు ముఖ్య అతిధిగా హాజరై, జీవాలకు నట్టల మందును వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జీవ జాతిని, పశు సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని



మాట్లాడారు. కార్యక్రమం లో పాడి రైతులు, గోపాల మిత్రలుతదితరులున్నారు.

## యూరియా సరఫరా లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

మిర్యాలగూడ, జనవరి 6. ప్రభాతవార్త:.



ప్రస్తుత యాసంగి సీజన్ వ్యవసాయ అవసరాల కొరకు రైతులకు యూరియా సరఫరాను ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ సమీపంలోని తుంగపాడు మార్క్ ఫె డ్ వేర్ హౌస్ గోడౌన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ యూరియా నిలువలు సరఫరా రవాణా లారీలు ఏర్పాటు తదితర సమస్యలను మార్క్ ఫె డ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శ్రీనివాస్ నగర్ లో గల ఎరువుల దుకాణంలో ఆన్లైన్ ద్వారా నిర్వహిస్తున్న ఎరువుల సరఫరా ప్రక్రియను పరిశీలించారు. డీలర్ ఎరువుల విక్రయాలు ఆన్ లైన్ లో ఏ విధంగా చేస్తున్నారని రైతుల ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు ఆయనతో మాట్లాడుతూ ఈ మండలం లోనే రైతులకు ఎరువులు సరఫరా చేయాలని, ఆన్ లైన్ లో స్టాక్ చూపించిన కొద్ది నిమిషాలలోనే యూరియా స్టాక్ అయిపోతుం దని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అంతకుముందు ఆయన జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయ శ్రవణ్ కుమార్ తో రబీ వ్యవసాయ ప్రణాళిక పై సమీక్షి ంచారు. కాగా ప్రస్తుత రబీ కి సంబంధించి జిల్లాలో 6,57,000 ఎకరాలు సాగు కానుందని, ప్రత్యేకించి రబీ లో 74 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా యూరియాని విక్రయించిన్నట్లు తెలిపారు. గోదాములో పదివేల మెట్లు టన్నులు నిల్వ ఉండగా డీలర్ల వద్ద మరో 3000 యూరియా ఉందన్నారు. ఏనుగులకు సంబంధించి జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద అమలు చేస్తున్న ఎరువుల యాప్ పై కలెక్టర్ ఆరా తీశారు. ఆయన వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెం పాటి, మార్క్ ఫె డ్ అధికారి వీరస్వామి, వ్యవసాయ సహాయ సంచాలకులు ధీరావత్ సైదా నాయక్ తదితరులున్నారు.

## మిర్యాలగూడ వార్త

## ఆగమోత్సూర్ కాంప్లెక్స్ లో క్యాలండర్ ఆవిష్కరణ

మాడుగులపల్లి, జనవరి 06(ప్రభాతవార్త



ప్రోగ్రెస్సివ్ రికగ్ నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పిఆర్టీయూ ) 2026 కాలమానిని, మంగళవారం మండలంలోని ఆగమోత్సూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,వినోద్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో,పిఆర్టీయూ మండల బాద్యులు మద్దిరాల నిరంజన్ రెడ్డి.ఉపాధ్యాయులు అంకెపాక నాగయ్య, సువర్ణ, శిరీష, రాజేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న, ఎస్ ఐ క్రిష్ణయ్య

మాడుగులపల్లి, జనవరి 06(ప్రభాత వార్త



సంక్రాంతి పండుగ సమీపిస్తున్న వేళ, పిల్లలు,యువత, చైనా మాంజాను వినియోగించ వద్దని,గాలిపటాలను ఎగుర వేయుటకు వాడే ఈ సింథ టిక్,ఫైబర్ కోటెడ్ విత్ గ్లాస్ పౌడర్ తో,తయారు చేసే ఈ మాంజాను వాడటం వలన పక్షులు,జంతువులు, ద్విచక్ర వాహన దారులు గాయలపాలయ్యే అవకాశం ఉందని,దీనిని ఎవరైనా అమ్మినా,కొనుగోలు చేసిన చట్టరీత్యా చర్యలంటాయని, 2026 సంవత్సరపు రోడ్డు భద్రతా వారోత్సావాల్లో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కస్నెకల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించిన ఎస్ ఐ క్రిష్ణయ్య .కార్యక్రమం లో పాఠశాల ఎఫ్ఏసీ ప్రధానోపాధ్యాయులు కార్లోస్, ఉపా ధ్యాయిని,ఉపాధ్యా యులు,విద్యార్థులు తదితరులున్నారు.

## చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి

మిర్యాలగూడ, జనవరి 6 ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని మన మిర్యాలగూడ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మన్నెం శ్రీధర్ రెడ్డి ఆకాంక్షి ంచారు. సంస్థ ఆధ్వర్యంలో జరిగిన జూనియర్ బాలికల కబడ్డీ పోటీలలో విజేతలుగా నిలిచిన బకల్వాడి పాఠశాల బాలికల జట్టుకు మంగళవారం రూ. 15 వేల ప్రైజ్ మని అందజేసి మాట్లాడారు. ప్రాచీన క్రీడ కబడ్డి అని, ప్రస్తుతం ప్రో కబడ్డీగా ఎంతోమంది యువ క్రీడాకారులను ఆటలో ప్రేరేపిస్తుందన్నారు. పాఠశాల స్థాయి నుండి బాలికలు క్రీడా పోటీల్లో పాల్గొని రాణించాలని కోరారు. ఈ సందర్భంగా విజేతలను ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు నామిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంగ సైదులు, ఉపాధ్యాయులు నల్ల మేకల వెంకయ్య ముదిరాజ్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

## ఉపాధి హామీ ఓపెన్ ఫోరం రూ.2.84 కోట్ల రూపాయల పనులపై సోషల్ ఆడిట్

హాలియా, ప్రభాతవార్త, జనవరి 6:

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి హాజరై ఆయా గ్రామాల్లో నిర్వహించిన సోషల్ ఆడిట్ నివేదికలపై సమీక్ష చేపట్టారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఆయా గ్రామాల్లో చేపట్టిన పలు పనుల్లో అధికారుల పర్యవేక్షణ పై జిల్లా అధికారి క్షేత్రస్థాయి నివేదికలను సమీక్షి ంచారు. గత వారం రోజులుగా ఆయా గ్రామాల్లో రిసోర్స్ పర్సన్ లు నిర్వహించిన సోషల్ ఆడిట్లో కూలీల వేతనాలు చెల్లింపులపై పలు రిజిస్టర్ లను మస్టర్లను పరిశీలన చేశారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో గడచిన ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.2.84 కోట్ల రూపాయలతో ఉపాధి హామీ పథకంలో అంతర్గత రహదారులు, ఫీడర్ ఛానల్, సిసి రహదారులు పలు పనులను చేపట్టినట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులను ఎటువంటి అవినీతి లేకుండా చేపట్టాలని సూచించారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏపీడి బాలకృష్ణ, అంబుడ్స్ మెన్ గౌరీ మహమ్మద్, ఎంపీడీవో సుజాత, ఏపీవో ప్రవీణ్ ,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ రైల్వేస్టేషన్ విద్యార్థుల సందర్శన



మిర్యాలగూడ, జనవరి 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన పినాకిల్ విద్యార్థులు మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థల అధినేత మదార్ మాట్లాడుతూ సామాన్యులు నిత్యం ప్రయాణం చేసే రైల్వే స్టేషన్ సందర్శన వలన వివిధ ప్రాంతాల ప్రజల జీవన విధానాలు, సంస్కృతి తెలుసుకోవడానికి ఉపయో పడుతుందన్నారు. స్టేషన్ సందర్శన అనేది ప్రయాణికుల రాకపోకలు, టికెట్ కౌంటర్లు, ప్లాట్‌ఫారమ్‌లు, రైళ్ల రాక పోకలు వంటి వాటిని ప్రత్యక్షంగా చూస్తూ రైలు ప్రయాణాన్ని, రైల్వే వ్యవస్థను అర్థం చేసుకోవడానికి ఒక విద్యాపరమైన, సరదా అనుభవం, ఇది పిల్లలకు ముఖ్యంగా రవాణా వ్యవస్థ గురించి నేర్పడానికి ఉపయోగపడుతుంది. స్టేషన్లలో ప్రయాణికులకు వేచి ఉండే గదులు, ఆహారం, పానీయాలు, టాయిలెట్లు వంటి సౌకర్యాలు ఉంటాయి, ఇవి ప్రయాణాన్ని సౌకర్యవంతంగా చేస్తాయి. కొన్ని స్టేషన్లు చారిత్రక లేదా నిర్మాణపరమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు..

## గురుకుల అక్రమాలపై విజిలెన్స్ విచారణ

మిర్యాలగూడ, జనవరి 6 ప్రభాతవార్త

నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ వద్ద ఉన్న బీసీ గురుకుల బాలికల( దామరచర్ల ) రెసిడెన్షియల్ పాఠశాలలో పలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు లిఖితపూర్వక ఫిర్యాదుల నేపథ్యంలో విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారుల బృందం మంగళవారం తనిఖీలను కొనసాగించింది. ఫేక్ బిల్లులతో రూ. 15 లక్షలకు పైగా ఫ్రాడ్ జరిగిందని ఆరోపిస్తూ సంబంధిత అధికారులకు ఫిర్యాదులు వెళ్లడంతో గడచిన రెండు రోజులుగా బీసీ గురుకుల బాలికల పాఠశాలలో విజిలెన్స్ అధికారుల బృందం తనిఖీలు చేపట్టింది. తనిఖీల పూర్తి నివేదికను అందించనున్నట్లు విజిలెన్స్ అధికారులు చెప్పారు. తనిఖీలలో అడిషనల్ కలెక్టర్ ఉన్నారు.

## విహారయాత్ర నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం

మిర్యాలగూడ, జనవరి 6 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ మోడల్ స్కూల్ విద్యార్థులను విహారయాత్ర తీసుకెళ్లేందుకు ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తు లు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎల్.రంజిత మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. పాఠశాలలో సుమారు 450 మంది విద్యార్థులు ఉన్నారని, వీరిని ఒక రోజు విజ్ఞాన విహారయాత్ర తీసుకెళ్లేందుకు అవసరం అయిన బస్సులతో పాటు టిఫిన్, భోజన, స్నాక్స్ అందించే ఆసక్తి ఉన్న వారు పాఠశాల లో సంప్రదించాల్సిందిగా కోరారు. వివరాలకు సెల్ నెం 9885456744 కి సంప్రదించాలని పేర్కొన్నారు.

## విద్యార్థుల్లో పఠనాసక్తి ని పెంపొందించాలి

మిర్యాలగూడ, జనవరి 6 ప్రభాతవార్త

విద్యార్థుల్లో పఠనాసక్తి ని పెంపొందించాలని నల్గొండ జిల్లా విద్యాధికారి బొల్లారం భిక్షపతి ప్రభుత్వ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని ఈదులగూడ ప్రాథమికోన్నత పాఠశాలని ఆకస్మిక తనిఖీ చేసిన డి ఈ ఓ, విద్యార్థులతో మాట్లాడి సెల్ఫ్ డిఫెన్స్, మధ్యాహ్న భోజనం, మౌలిక వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించాలని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణ మరింత పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఆర్. మంగ్యా నాయక్ ఉన్నారు.

## పవన పుత్రుడికి పంచామృతాభిషేకాలు

**నేరేడుచర్ల జనవరి 6 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లోని శ్రీ కోదండ రామాలయంలో కొలువైన పవన పుత్రుడు ఆంజనేయ స్వామికి మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో పంచామృతాభిషేకాలు చేశారు, ఆలయ పూజారి బృందావనం శ్రీరామ నరసింహతేజ ,వెదాపండితుడు నరసింహ లఆధ్వర్యంలో ఆవు పాలు ఆవు పెరుగు ఆవు నెయ్యి తేనె పంచదార కొబ్బరి నీళ్ల వివిధ రకాల పండ్ల రసాలతో వేదమంత్రాలతో సాంప్రదాయ సిద్ధంగా అభిషేకం చేసి ప్రత్యేకంగా తమలపాకులతొ అష్టోత్తర, పుష్పార్చన విశేషపూజలు జరిపి వడమాలతో పూలమాలలతో పూలతో అలంకరించారు, ధనుర్మాస ఉత్స వాల్లో భాగంగా తిరుప్పావై 21వ పాశురం పారాయణం చేశారు, అనంతరం ఆలయ ఆవరణలోని మండపంలో శ్రీ హనుమత్ సుదర్శన నరసింహ యజ్ఞాన్ని నిర్వహించారు, అత్యధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడంతో ఆలయ మండపం భక్తులతో కిటకిటలాడింది అనంతరం భక్తులకు ఆధ్వర్యంలో తీర్థప్రసాదరణ అందజేశారు ఈ పూజా కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, ఆలయ ధర్మకర్తలు రాచకొండ



రామచంద్రరావు, రాచకొండ మధుసూదన్ ,రాచకొండ నాగ మాధవరావు, పులిజాల వెంకటరమణారావు, చింతకుంట్ల పూర్ణ చంద్రారెడ్డి, పొనుగోటి జంగారావు,ఉప్పల కృపాకర్, తాటికొండ వెంకటరెడ్డి, మాశెట్టి సైదయ్య, భువనగిరి అంజయ్య, కొప్పు లక్ష్మీనారాయణ, తాటికొండ శ్రీరామ్ రెడ్డి, తాటికొండ నర్సి రెడ్డి, రమణ, గుండ్రెడ్డి కరుణాకర్ రెడ్డి, వంకాయల శ్రీనివాసరావు, కృష్ణారెడ్డి, యర్రం శెట్టి సత్యనారాయణ, కాంపెల్లి నారాయణరెడ్డి, కొక్కండ్లవెంకటేశ్వర్లు, శివ, ముక్కపాటి శ్రీను, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు

## మైనర్లు వాహనాలు నడపటం చట్ట ప్రకారం నేరం

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 06, ప్రభాతవార్త :**




మైనార్టీ తీరని బాలలు బాలికలు బైకులు, కార్లు తదితర వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని ఆదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ తెలిపారు. రోడ్డు భద్రత మాసోత్స వాల లో భాగంగా మంగళవారం స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె విద్యార్థులను ఉద్దే శించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టంలో పొందుపరిచిన అంశాలలో రోడ్డు భద్రతకు సంబంధించి న అంశాల పట్ల కనీస, ప్రాథమిక అవ గాహన కలిగి ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు. వాహనం నడిపేవారు హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవటం, అతివేగంగా, అజాగ్రత్తగా వాహనాలు నడపడం కూడా చట్ట ప్రకారం నేరమే అన్నారు. అట్టి నేరాలకు పాల్పడిన వారికి జరిమానాలతో పాటు జైలు శిక్షలు కూడా విధించడం జరుగుతుందని న్యాయ మూర్తి తెలిపారు. రోడ్డు ప్రమాద మరణాల వల్ల కుటుంబాలు అగాధం లోకి నెట్టబడుతున్నాయనీ అటువంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరూ సమాజాన్ని జాగృతం చేయాలని ఆమె విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, పోలీస్ అధికారులు తదితరుల చేత రోడ్డు భద్రత నియమాలు పాటి స్తామని ప్రతిజ్ఞ చేయించా రు. ఈ కార్య క్రమంలో న్యాయవా దులు కాల్వ శ్రీనివాసరావు, ఎంఎస్ రాఘవరావు, నాగేష్ రాథోడ్, సైదా హుస్సేన్, ఉదారి యాదగిరి, అడవి రాముడు, శంకర్ నాయక్, కళాశాల కరస్పాండెంట్ పశ్య శ్రీనివాస్ రెడ్డి, పిల్లలమర్రి శ్రీనివాస్, న్యాయశాఖ సిబ్బంది అనిత, సుశీల, హెడ్ కానిస్టేబుల్ రాములు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణపై రైతులకు అవగాహన

**గరిడేపల్లి, జనవరి 6, ప్రభాతవార్త :**

రైతులు సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ పై అవగాహన పెంచుకోవాలని సుస్థిర వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రకళ కోరారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ చ్ మేనేజ్మెంట్ ఆర్థిక సహాయంతో సేంద్రియ వ్యవసాయంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు మంగళవారం సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ పై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పూర్తిగా సేంద్రియ పద్ధతిలో సాగు చేసే అన్ని రకాల ఉత్పత్తులపై సేంద్రీయ ధ్రువీకరణను సులభంగా పొందవచ్చు అని తెలిపారు. ఆహార ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, పూల తోటలతో పాటు, మిర్చి, పసుపు వంటి సుగంధ ద్రవ్యాల పంటల సాగు చేపట్టిన రైతాంగం సేంద్రీయ ధ్రువీకరణను



పొందాలని సూచించారు. ప్రతి ఏడాదికి ఒక హెక్టార్ కి 700 రూపాయల ఖర్చు అవుతుందని తెలిపారు. వీటిలో ఆహార ధాన్యాలు, కూరగాయలు, పూలు, సుగంధ ద్రవ్యాలకు సేంద్రీయ పంటగా ధ్రువీకరణ పొందేందుకు రెండు సంవత్సరాలు పడుతుంది అని తెలిపారు. బహు వార్షిక పండ్ల తోటలకు మూడేళ్లు పడుతుందని, ఈ లోగా సేంద్రియ ఉత్పత్తి గానే రైతులు అమ్ముకోవచ్చు అని తెలిపారు. సేంద్రీయ ధ్రువీకరణ సర్టిఫికెట్లను ప్రతి ఏట రెన్యువల్ చేయించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం హైదరాబాదులోని సుస్థిర వ్యవసాయ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వివిధ రకాల పంటలో కషాయాలు, ద్రావణాలు తయారీ వాటిని ఉపయోగించే పద్ధతులు, పంట మార్పిడి విధానం పై ఆయన రైతులకు వివరించారు. కార్యక్రమంలో కె వి కె శాస్త్రవేత్తలు డి నరేష్, ఏ కిరణ్ వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 50 మంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

## నేడు మేడారంలో ఉచిత పశు వైద్య శిబిరం

**నేరేడుచర్ల జనవరి 6 ప్రభాతవార్త** నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 7న బుధవారం ఉదయం 830 గంటలకు మండలం లోని మేడారం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి సన్నీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు, ఈ అవకాశాన్ని పశుపోషకు సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## దాతల సహకారంతో గ్రామాభివృద్ధికి బాటలు

**గరిడేపల్లి, జనవరి 6, ప్రభాతవార్త :** దాతల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కల్మలచెరువు గ్రామ సర్పంచ్ బచ్చలకూరి శ్రీను అన్నారు. కలమలచెరువు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో దాతల సహకారంతో టాయిలెట్లు, స్టోర్ రూమ్ నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందించే నిధులే కాక గ్రామంలోని దాతలు సహకరం తీసుకొని గ్రామంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం,



అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తానని తెలిపారు, గ్రామానికి చెందిన 9వ వార్డు సభ్యుడు ఆరె వెంకటరెడ్డి తల్లి లక్ష్మమ్మ సొంత ఖర్చులతో టాయిలెట్ల నిర్మాణానికి సహకరించగా, బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుగురు సత్యనారాయణ రెడ్డి నారాయణమ్మ స్టోర్ రూమ్ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గ్రామంలో ప్రజలకు అవసరమైన పనుల విషయంలో దాతలు ముందుకు వచ్చి సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా దాతల ఇద్దరిని శాలువలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గుత్తికొండ వెంకటరమణారెడ్డి, కుక్కనూరు అంజయ్య, పంచాయతీ కార్యదర్శి మోనిక, కందుల త్రివేణి నవీన్, అమరవరపు నాగయ్య, ఆర్ వెంకటరెడ్డి, ఎలుగూరి సత్య నారాయణ రెడ్డి, గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలకు ఉపాధ్యాయుడి చేయూత

**గరిడేపల్లి, జనవరి 6, ప్రభాతవార్త :**



తాను పనిచేసే పాఠశాలకు చేయూతనందించేందుకు ఉపాధ్యాయులు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని మండల విద్యాధికారి చత్రునాయక్ అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న బోళ్ల గోవిందరెడ్డి అనే ఉపాధ్యాయుడు 5 వేల రూపాయల ఆర్థిక సహాయంతో ఐదు చెత్త బుట్టలు, మూడు డ్రమ్ములు మంగళవారం పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి పాల్గొని మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన చిన్నచిన్న పనులకు ఆ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆర్థిక సహాయాన్ని అందించి ఇతరులకు ఆదర్శంగా నిలవడం హర్ష నియమన్నారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయుడు బోళ్ల గోవిందరెడ్డిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె సాయిలు, జి సునీలా రాణి, ఆర్ శోభన, ఎండి ఖాజా మొహినిద్దీన్, ఎస్ భాగ్యలక్ష్మి, నాగేందర్, ఎం ధనలక్ష్మి, బి హుస్సేన్, ఎం కృష్ణ ప్రసాద్, ఎస్ వెంకటేశ్వర్లు, సిఆర్పి రామకృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ చాలీసా పారాయణములు

**మేళ్ళచెరువు జనవరి 06 ప్రభాతవార్త:** స్థానిక శ్రీగోదాభూనీల సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్స వ 22వ రోజు కార్యక్రమాలలో భాగంగా హనుమాన్చాలిసా పారాయణ



ములు, అభిషేకములు, కుంకు మార్చనలు, హారతులు, దైవనామ స్మరన భజనలు, గుడిసేవలు, తిరుప్పావై 22వ పాశుర గానం, పఠనం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదా చార్యులు, మోహనకృష్ణమాచార్యులు, నరిగిరినాధుని రాఘవా చార్యులు, నరసింహాచార్యులు, రంగభట్టరాచార్యులు, కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, మృత్యుంజయశాస్త్రి, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్శర్మ, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పనివేళల్లో సహకార సంఘానికి తాళం

**నేరేడుచర్ల జనవరి 6 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న సహకార సంఘాన్ని ముఖ్యకార్య నిర్వాహణాధికారి గుండు వెంకన్న మూసి వేసి తాళం వేస్తున్నారని అదే కార్యాలయంలో స్టాఫ్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న జింకల భాస్కర్ మంగళ



వారం ఆరోపించారు. కార్యా లయం తెరిచి ఉంచాల్సి న సమయంలో ఆయనకు ఇష్టం వచ్చినట్లు తాళాలు వేసుకోని వెళ్తుండడంతో సిబ్బంది ఇబ్బంది పడుతున్నామని అన్నారు. ఇదేమటని ప్రశ్నిస్తే నా ఇష్టంనాఊరునా సొసైటీ నేను అంతే చేస్తా అని సమాధానం ఇస్తున్నాడని వాపోయాడు. అధికారులు చొరవ తీసుకోని ఈ విషయంపై విచారణ చేపట్టి సీఈఓపై చర్యలు తీసుకోవాలని భాస్కర్ కోరారు. ఈవిషయంపై సీఈఓ గుండు వెంకన్నను వివరణ కోరగా భోజన సమయంలో తాళం వేసుకోని ఇంటికి వచ్చానని. తాను కాకుండా ఇంకా ఇరువురు సిబ్బంది ఉన్నారని పని వేళల్లో మూసి వేయడం లేదని పేర్కొన్నారు

## మాంజా దారం విక్రయించొద్దని నోటీసులు జారీ

**రాజాపేట జనవరి 6 ప్రభాతవా**

రాజాపేట మండల కేంద్రంలోని పలు దుకాణాలకు గ్రామపంచాయతీ పాలకవర్గం మంగళవారం నోటీసులు జారీ చేశారు. మాంజా దారం విక్రయించందని నోటీసులలో పేర్కొన్నారు

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



**తుర్కపల్లి జనవరి 6 ప్రభాతవా**

మండలం చొక్లా తండా, రాంపూర్ తండా గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలకు గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచులు భూక్య రాజారాం నాయక్, గుగులోతు బద్దు నాయక్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని గొర్రెల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేయడం ద్వారా జీవాల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. దీనివల్ల గొర్రెలు ఆరోగ్యవంతంగా ఉండడంతో పాటు వాటి పెరుగుదల మెరుగవుతుందని అన్నారు. సంవత్సరానికి కనీసం మూడుసార్లు నట్టల నివారణ మందులను జీవులకు త్రాగించడం వలన బలంగా తయారవుతాయని ,తద్వారా గొర్రెల పెంపకం దారులకు ఆర్థికంగా మంచి లాభాలు అందుతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచులు సుమన్, కిషన్ ,పశువైద్య సిబ్బంది రాఘవేంద్ర, శంషొద్దీన్, పెండెం ప్రవీణ్, పాల్గొన్నారు

## కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం పెండింగ్‌లో ఉన్న పనులు..



**ఆలేరు, జనవరి 6, ప్రభాతవార్త:**

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఆలేరు పట్టణంలోని స్మశాన వాటిక పనులు పెండింగ్‌లో ఉన్నాయని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాదురి అచ్చయ్య ఆరోపించారు. స్థానిక సమస్యలపై మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అచ్చయ్య మాట్లాడుతూ, ఆలేరు జూనియర్ కళాశాల ప్రక్కన ఉన్న స్మశాన వాటికలో అనేక సమస్యలు నెలకొన్నాయని తెలిపారు. నాసిరకం పనులు పూర్తిస్థాయిలో జరగకపోవడంతో పాటు మౌలిక సదుపాయాలకు సంబంధించిన అనేక పనులు ఇంకా అసంపూర్తిగా ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించి, పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణమే ప్రారంభించి పూర్తిచేయాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రారంభమైన స్మశాన వాటికల పనులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో నిలిచిపోయాయని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని పట్టించుకోవడం లేదని బీజేపీ నాయకులు విమర్శించారు. ఆలేరు నియోజకవర్గంలోని సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య తక్షణమే స్పందించి అభివృద్ధి పనులు చేపట్టాలని బీజేపీ డిమాండ్ చెశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కామిటికారి కృష్ణ, కౌన్సిల్ మెంబర్ వడ్డెమాను నరేందర్, మాజీ అధికార ప్రతినిధి తునికి దశరథ, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు జంపాల శ్రీను, కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందేల సుభాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎలగల వెంకటేష్, ఉపాధ్యక్షుడు సుక్కరాజు, సీనియర్ నాయకులు తోట మల్లయ్య, పసుపు నూరి వీరేశం, పంపరి లక్ష్మీనారాయణ, మైదం ఆంజనేయులు, ఎలగందుల సురేష్, పస్తం ఆంజనేయులు, పత్తి రాములు, అలాగే శక్తి కేంద్రం ఇన్‌చార్జి ఏఎన్ఆర్ గార్డెన్ నర్సిరెడ్డి, కళ్లెం రాజు, బీజేవైఎం ఉపాధ్యక్షుడు కంతుల శంకర్, ఓబీసీ టౌన్ అధ్యక్షుడు ఎగిడి సంపత్, బూత్ అధ్యక్షులు గుర్రం నరసింహులు, బీజన కొమురయ్య, కటకం వెంకటేష్, జూకంటి సంపత్, ఆనంద్, శివ తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా బొందుగుల అబిద్



**రాజాపేట జనవరి 6 ప్రభాతవార్త**

బి ఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బొందుగుల గ్రామానికి చెందిన అబ్దుల్ అబిద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మైనార్టీ సెల్ ఎస్కే కరీం, మాజీ డైరెక్టర్ రాములు నాయక్, రాజాపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడదే వీరేశం, మాజీ జిల్లా ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఎర్రగోకుల జశ్వంత్, ఉప సర్పంచ్ లు రెడ్డబోయిన కవిత రాజు, బోళ్ల హర్షవర్ధన్ రెడ్డి, పుప్పాల సిద్ధులు, రావి కొండల్ రెడ్డి, కొవ్వూరి కరుణాకర్ రెడ్డి, ముక్తాల శ్రీకాంత్ రెడ్డి, మాలావత్ బద్రిదేవలా నాయక్, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన ఆబిద్ ను పలువురు శాలువల తో సత్కరించి అభినందించారు.

## భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు..




**రాజాపేట, జనవరి 6, ప్రభాతవార్త:**

రాజపేట మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మండల సమితి సమావేశం కామ్రేడ్ ఎండి దస్తగిరి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ గారు హాజరై మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డపై వందేలు పూర్తి చేసుకున్నదన్నారు. భూమి కొరకు భుక్తి కొరకు వెట్టిచాకరి విముక్తి ఈ నేపథ్యంలో 100 సంవత్సరాలు ముగింపు సభ ఖమ్మంలో జరుగుతున్న సందర్భంగా రాజపేట మండలం నుండి వందలాది మందిని తరలించాలని అన్నారు ఈ సమితి సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుర లింగం జిల్లా సమితి సభ్యులు గాదగాని మాణిక్యం మండల సహాయ కార్యదర్శి ఇంజా హేమలత ఎండి దస్తగిరి జంగా అంజయ్య మంగ ఐలయ్య ఎడ్ల ప్రభాకర్ రాములు గుంటి యాదగిరి సిద్ధులు దొరగొల్ల సత్తయ్యరచ్చ నర్సింలు శ్రీనివాస్ గారు గొర్రెల పోశయ్య పాల్గొన్నారు

## చిన్న మేడారం జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ





**రాజాపేట జనవరి 6 ప్రభాతవా**

రాజాపేట మండలం చిన్న మేడారం సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్సు చింతల సంపత్, చింతల అంజయ్య చింతల సత్తయ్య గంధం కుమార్ బూరుగుపల్లి కుర్రారం గ్రామాల సర్పంచులు చింతల సంపత్ బొడ్డు భాస్కర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జాతర కొనసాగుతుందని తెలుపగా ప్రశాంత వాతావరణంలో భక్తి శ్రద్ధలతో జాతర నిర్వహించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జాతర నిర్వాహకులు ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ను శాలువతో సత్కరించారు. రాజాపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఆయన పరిశీలించారు. ఎస్పీ వెంట ఏసీపి శ్రీనివాస నాయుడు, యాదగిరిగుట్ట రూరల్ సిఐ మాదాసు శంకర్ గౌడ్, ఏఎస్ఐ ప్రకాష్, ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు




## హరే రామ నామ జప యజ్ఞం

**రాజపేట, జనవరి 6, ప్రభతవార్త:**

రాజపేట లోని మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి హరే రామ నామ జప యజ్ఞం భజన కార్యక్రమం జరిగింది. మర్కు క్ శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాశి పల్లి శ్రీధర్ శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ చేశారు. బీర్రు సుదర్శన్, కోనూరు బిక్షపతి, నాళ్ల శేఖర్, ఉప్పల స్వప్న ఉప్పల రమేష్ తదితరులున్నారు

## తిరుమలలో పరకామణి సేవలో ఇమ్మడి

**రాజాపేట, జనవరి 6, ప్రభాతవార్త :**

రాజపేటకు చెందిన రిటైర్డ్ గురుకుల ప్రధానోపాధ్యాయులు ఇమ్మడి వెంకటేశ్వర్లు గుప్తా తిరుమలలో పరకామణి సేవలో పాల్గొన్నారు. మంగళవారం ఆయన వివరాలు చెబుతూ పదవసారి హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఎంతో సంతోషంగా ఉందని స్వామి వారి సేవలో పాల్గొనడం జన్మ ధన్యమైందని తెలిపారు.

## హరిదాసు రేపాక సంకీర్తనలు ప్రారంభం.

**రాజాపేట, జనవరి 6, ప్రభతవార్త:**



మండల కేంద్రమైన రాజాపేట లో ధనుర్మాసం సందర్భంగా హరిదాసు సంకీర్తనలు ప్రారంభమయ్యాయి. దాదాపు 50 సంవత్సరాలుగా ఈ సంకీర్తనలు జరుగుతున్నాయి. హరిదాసు రేపాక మురళి 40 సంవత్సరాలుగా ధనుర్మాసంలో హరిదాసు సంకీర్తనలు చేయగా గత ఆరు సంవత్సరాల నుండి తన కూతురు భాగ్యలక్ష్మి వారసత్వాన్ని అందుకున్నారు. వేకువ జామున లేచి హరిదాసు సంకీర్తనలు చేస్తూ ప్రధానవీధులలో సంచరిస్తున్నాను. తన తండ్రి మురళి పాడిన పాటలను ప్రత్యేకంగా మైకులో వినిపిస్తూ ప్రజలను మేల్కొల్పుతున్నారు. ఈ సందర్భంగా భక్తులు తోచిన వస్తువులు బియ్యము నగదు బట్టలను బహుమతిగా అందజేస్తున్నారు. రాజాపేట లో ఇలాంటి కార్యక్రమం కొనసాగడం సంతోషంగా ఉందని నాలుగవ వార్డు సభ్యురాలు బీర్రు రమా సురేష్ అన్నారు.

## పరిసరాలు పరిశుభ్రత అందరూ పాటించాలి.



**రాజాపేట, జనవరి 6, ప్రభాతవార్త:**

గ్రామ పరిశుభ్రత తలో అందరూ భాగస్వాములు కావాలి గ్రామం పరిశుభ్రంగా ఉంటే ప్రజలకు కూడా ఆరోగ్యంగా ఉంటారని గ్రామ సర్పంచ్ గొలుసులు అనూష యాకూబ్ మంగళవారం వీధులు పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు అందులో భాగంగా రోడ్లపై ప్లాస్టిక్, కవర్లు, వ్యర్థ పదార్థాలను వేయకూడదని గ్రామ ప్రజలను కోరారు.. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగ శ్రీకాంత్,పంచాయతీ కార్యదర్శి మోనిక, వార్డు సభ్యులు బొమ్మ కంటి లింగయ్య,గిరిరాజు రాజమణి,బొమ్మ కంటి సిద్ది రాజు, జంగ బాల నరసయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం రామ చంద్రారెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బొమ్మకంటి జంపయ్య, గ్రామస్తులు చిన్నం సిద్దిరాజు, మహమ్మద్ జాంగిర్,రామచంద్ర్ణ పంచాయతీ సిబ్బంది. బాలరాజ్ సిద్ధులు, బాలయ్య,యాదగిరి, లక్ష్మి, శకుంతలలు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## సైబర్ వారియర్స్ కు ప్రశంసా పత్రాలు

.సైబర్ నేరాల నియంత్రణలో ప్రతిభ చూపిన

**సూర్యాపేట, జనవరి 06, ప్రభాతవార్త:**

సైబర్ మోసానికి గురైన నగదును తిరిగి బాధితుల ఖాతాలో జమ చేయడంలో, కేసులను త్వరగా చేదించడం, సైబర్ నేరాల నియంత్రణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంలో ప్రతిభ చూపి బాగా పనిచేసినా సూర్యాపేట పట్టణ పిఎస్ సైబర్ వారియర్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కోదాడ పట్టణ పిఎస్ సైబర్ వారియర్ కానిస్టేబుల్ శివకుమార్, సూర్యాపేట రూరల్ పిఎస్ సైబర్ వారియర్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు లకు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పినరసింహ,మర్యాదపూర్వకంగా కలిసినారు. ఎస్పి సిబ్బంది అభినందించి శుభాకాంక్షలు తెలిపినారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ విభాగం ఆద్వర్యంలో తెలంగాణ నందు ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి ఐపీఎస్, సైబర్ సెక్యూరిటీ అడిషనల్ డీజీ షికా గోయల్ ఐపిఎస్ ల,చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. సూర్యాపేట జిల్లా



సైబర్ సెక్యూరిటీ సెల్ ఆధ్వర్యంలో ప్రతి పోలీస్ స్టేషన్ నందు సైబర్ వారియర్స్ పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందుకున్న జిల్లా సైబర్ వారియర్ కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పి నరసింహ అభినందించి, భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు. సైబర్ నేరాల నియంత్రణలో జిల్లా పోలీసుల కృషి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందడం పట్ల జిల్లా పోలీసు విభాగం హర్షం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ సెల్ సిబ్బంది ఉన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో మందుల పంపిణీ

**జాజిరెడ్డిగూడెం, జనవరి 06 (ప్రభాత వార్త):**

అర్వపల్లి గ్రామంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చిల్లంచెర్ల విద్యాసాగర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పశుపోషణ రైతులకు అవసరమైన మందులను పంపిణీ చేసి, పశువుల ఆరోగ్య పరిరక్షణకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిడి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల రాంబాబు, వార్డు సభ్యులు నోముల కార్తీక్, సాయిని కలమ్మ, వీరస్వామి, లింగంపల్లి సైదులు, మామిడి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భైరబోయిన మహారాజు, మామిడి సురేష్,



భైరబోయిన నగేష్, బింగి శ్రీకాంత్, వెటర్నరీ డాక్టర్ అర్జున్, యాకయ్యతో పాటు రైతులు, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

## టి యు జేఏసీ మహాసభకు ఆరాధ్య ఫౌండేషన్ సంఘీభావం

ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధం

**సూర్యాపేట టౌన్, జనవరి 06, ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమకారుల ను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 10న తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ, ఆధ్వర్యంలో జరిగే మహాసభకు ఆరాధ్య ఫౌండేషన్ సంఘీభావం, తెలుపుతున్నట్లు ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి పొడుగు శ్రీధర్ తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ , కాంగ్రెస్ పార్టీ ఎన్నికల అధికారిక మ్యానిఫెస్టో ప్రకటించి , అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను ఆదుకుంటామని చెప్పి ఆచరణలో జాప్యం చేస్తూ, నేటికీ ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ తాడోజు వాణి, సీఈవో తాడోజు శ్రీకాంత్ రాజు, ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సాధనలో ఆరాధ్య ఫౌండేషన్ సంస్థ చైర్మన్ ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్ గా ఉన్నప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి గన్ పార్క్ వరకు 2000 మంది విద్యార్థులతో పాదయాత్ర నిర్వహించి తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్షను చాటి చెప్పారని అన్నారు. తెలంగాణ విద్యార్థి ఘనపరిషత్తు రాష్ట్ర అధ్యక్షులుగా కూడా పని చేశారని చెప్పారు. ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమంలో అమరులైన కాసోజు శ్రీకాంత్ చారి, కొండేటి వేణుగోపాల్ రెడ్డి, కానిస్టేబుల్ కృష్ణయ్య వంటి ఎందరికో ఆర్థిక సహాయం చేసిందని తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమ నేపథ్యం కలిగిన డాక్టర్ వాణి , సీఈఓ తాడోజు శ్రీకాంత్ రాజుల ఆదేశం మేరకు రాష్ట్ర కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు .కార్యక్రమంలో మైనార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎస్, కె, సయ్యద్, ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర నాయకులు దారా శ్రీనివాస్, దువ్వ గిరి, ధరావత్ శంకర్, ఆరే శేఖర్ రెడ్డి, బద్రి గౌడ్, సిరివెళ్ల శ్రీనివాస్, బుర్రి శరత్, యూసుఫ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా వ్యాప్తంగా జరిగే జీపు జాతాను జయప్రదం చేయండి

**సూర్యాపేట టౌన్, జనవరి 06, ప్రభాతవార్త:**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ జనవరి 9 నుండి11 వరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా జరిగే జీపు జాతాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల సంయుక్త సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 12 సంవత్సరాలుగా అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల, రైతుల, వ్యవసాయ కార్మికుల హక్కులను కాలరాస్తూ వారి మనుగడకే ప్రమాదం కలిగించే చర్యలకు పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ దేశంలో అనేక సంవత్సరాలుగా పోరాడి కార్మికులు సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలకు రద్దు చేస్తూ కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందన్నారు. రైతాంగానికి గిట్టుబాటు ధరలు, స్వామినాథన్ సిఫారసులు అమలు చేయకుండా విద్యుత్ సవరణ బిల్లు తీసుకువచ్చి రైతాంగం మెడకు ఉరిపెట్టే విధంగా చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ దేశంలో అనేక సంవత్సరాలుగా వ్యవసాయ కార్మికులు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని విబి జి రామ్ జి పేరు మార్చి పోరాడి సాధించిన చట్టాన్ని పథకంలో మార్చిందన్నారు. ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ 60 శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలని చెప్పడంలో అర్థం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతాంగం, వ్యవసాయ కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జనవరి 9 నుండి11 వరకు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, పట్టణ కేంద్రాల్లో జీబుజాత నిర్వహిస్తున్నామని ఈ జాతాను కార్మిక వర్గం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొలిశెట్టి యాదగిరిరావు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం రాంబాబు, రైతు సంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు జంపాల స్వరాజ్యం పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు

**మోతె జనవరి 6 ప్రభాత వార్త..**



.మండల పరిధి లోని మమిళ్ళగూడెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర విద్యానిలయం లో అయ్యప్ప స్వాములకు మంగళ వారం ఆజాద్ విద్యాసంస్థల యాజమాన్యం ఘనంగా భిక్ష ఏర్పాటు చేసింది. పాఠశాల చైర్మన్ మహమ్మద్ జానిమియా కులమతాలకు అతీతంగా, మతసామరస్యాన్ని చాటుతూ ప్రతి సంవత్సరం అయ్యప్ప దీక్ష పూనిన భక్తులకు పాఠశాల ప్రాంగణంలో భిక్ష ఏర్పాటు చేస్తూ స్వాముల ఆశీర్వాదాలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. సర్వమత సమ్మేళనంగా సమాజం ముందుకు సాగాలని, అందరి దేవతల ఆశీర్వాదాలతో అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. భగవంతుని ఆశీర్వాదాల ఫలితంగానే గత 33 సంవత్సరాలుగా సైనిక్, నవోదయ, గురుకుల, ఏకలవ్య, సీబీఎస్ఈ తో పాటు పదో తరగతిలోనూ 100 శాతం ఫలితాలు సాధించగలుగుతున్నామని జనీమియా ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మీరాంభి, ప్రిన్సిపాల్ సఫియా, డైరెక్టర్లు అబ్దుల్ ఆజాద్, సయ్యద్ మియా తో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న కాంగ్రెస్ కార్యకర్త సతీమణిని పరామర్శించిన నాయకులు

**జాజిరెడ్డిగూడెం, జనవరి 06 (ప్రభాత వార్త):**



కాంగ్రెస్ కార్యకర్త కుడుపాల రవి సతీమణి రేణుక అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న అర్వపల్లి గ్రామ సర్పంచ్ ఆమెను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిడి శ్రీను, మూసి చెర్మన్ అలవాలా వెంకట స్వామి, కాంగ్రెస్ మండల నాయకులు భైరబోయిన మహారాజు, కోమరి మల్లయ్య, కోపోజు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖకు నూతన నాయకత్వం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 06 (ప్రభాత వార్త):**



జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని రామన్నగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొరపల్లి మధు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అక్కెనపల్లి నరేష్ రాజీనామా చేయడంతో వాటిని పార్టీ ఆమోదించి నూతన గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షులుగా శివరాత్రి మహేష్‌ను, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ఆమనగంటి నాగరాజును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు, తుంగతుర్తి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రెడ్డి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొరపాక సత్యం, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్, జాజిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, మండల నాయకులు భైరబోయిన మహారాజు, ఖాజా, రమావత్ లాలు, ఆలకుంట్ల నరసింహా, పూల సైదులు, కాంచన శేఖర్, తవిటి సైదులు, అక్కెనపల్లి నవీన్, మామిడి అనిల్, మామిడి రాజు, మండల ప్రవీణ్, దొరపల్లి సాయి, తోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని పసరకట్టు వైద్యశాలలపై చర్యలు తీసుకోవాలి



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 6, ప్రభాత వార్త :** హుజూర్ నగర్ పట్టణంలో ఎటువంటి వైద్య శాఖ అనుమతులు లేకుండా నడుపుతున్న పసరుకట్టు వైద్య శాలలపై జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవా లని ఓయూ ఐకాస నాయకుడు డాక్టర్ సోమగాని నరేందర్ గౌడ్ మంగళ వారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడు తూ హుజూర్ నగర్ లోని లింగగిరి రోడ్డు లో కొన్ని సంవత్స రాలుగా నడుపుతున్న పసరుకట్టు వైద్య శాలలు వైద్య అధికారుల దృష్టికి రాకపోవడం దురదృష్టకరమ న్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో ఆయుర్వేద, యోగ, యునాని, సిద్ధ హోమియోపతి వైద్య సంస్థలకు మాత్రమే అను మతులు ఇస్తారని పసరు కట్టు వైద్యశాలలకు ఎటు వంటి అను మతులు లేకున్నా ప్రజల ఆరోగ్యం తో చెలగాట మాడు తున్న పసరకట్టు వైద్యశాలల నిర్వహాకులపై చర్యలు తీసుకో వాలని ఆయన డిమాండ్ చేశారు.

## పాడి గేదేల పెంపకం వల్ల ఆర్థికంగా అభివృద్ధి

**మేళ్ళచెరువు జనవరి 06 ప్రభాతవార్త:**



మండలంలోని వెంకట్రామాపురం గ్రామములో మంగళవారం మైహోమ్ ఇండస్ట్రీయస్, మహా సిమెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేఘా ఉచిత పశువైద్య శిభిరమును జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సంధర్భముగా జిల్లా పశువైద్య అధికారి మాట్లాడుతూ రైతులంతా పాడిగేదేలను అధికసంఖ్యలో పెంచాలని పాడిగేదెల పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని పాడిగేదెలను పోషించినవారు పాలఉత్పత్తుల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. పశువులకు, గొర్రెలకు, మేకలకు, ఉచిత వైద్యము, ఉచితమందులు అందచేశారు. ఈ కార్య క్రమాలలో సర్పంచ్ బేతా రామిరెడ్డి, మైహోం యూనిట్ హెడ్ నందనముడి శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ శ్రీరామ్, అప్పలరాజు, ఉపసర్పంచ్ షేక్ కరీంసాహెబ్, మాజీ సర్పంచ్ బేతా కల్పనవీరనాగిరెడ్డి, వైదిరెడ్డి, కార్యదర్శి ఆకాశపు పవన్కుమార్, వార్డుసభ్యులు సురేశ్, లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, నాగుల్మీరా, జోరాబి, కాసింబీ, కళావతి తో పాటు వైద్యసిబ్బంది, గ్రామపెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ అభిమాన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 6, ప్రభాత వార్త :**

హుజూర్నగర్ పట్టణంలో మంగళవారం జూనియర్ ఎన్టీ ఆర్ అభిమాన సంఘం తెలం గాణ స్టేట్ వైడ్ అధ్యక్షులు వేము ల నర్సయ్య అధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవి ష్కరించి అభిమానులకు, స్థాని కులకు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా పలువురు అభిమా న సంఘ నాయకులు మాట్లాడు తూ ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అ సోసియేషన్ నాయకులు కర్నె రామ్మోహన్ రెడ్డి, ఆవుల హరి కృష్ణ, గొర్రె వీరబాబు, పర్వత వెంకన్న, శివ, వేణు, తారక్, శ్రీను, సందీప్, మహేష్, గోపి, హరి కృష్ణ, పవన్, వంశీ, హరి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో యూత్ పేరు చెప్పి గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు

**మఠంపల్లి. జనవరి 06 ప్రభాతవార్త.**



మండలంలోని రఘునాథపాలెం గ్రామంలో మదీనా యూత్ పేరుతో గొడవలు, అల్లర్లు జరుగుతున్నాయని సమాచారం మేరకు మంగళవారం హుజూర్నగర్ సిఐ జి చరమందరాజు మఠంపల్లి పోలీస్ స్టేషన్ కు యూత్ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ యువజన సంఘాల పేరుతో మంచి పనులు చేయాలి తప్ప దానిని అడ్డం పెట్టుకొని మతాలకు పార్టీలకు కొమ్ము కాస్తూ గ్రామంలో ఇలాంటి గొడవలు అల్లర్లు సృష్టించిన యూత్ సభ్యులను బాధ్యులుగా చేస్తూ బైండోవర్లు మరియు నేరాలకు పాల్పడిన వారిపై రౌడీషీట్ ఓపెన్ చేసి కఠినంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు రఘునాథపాలెం గ్రామం అన్ని మతాల ప్రజలకు నిలయంగా ఉంటూ సర్వమత సమ్మేళనంగా పేరుపొందిన గ్రామాన్ని కమ్యూనల్ గ్రామంగా తయారు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రఘునాథపాలెం గ్రామంలో ఎలాంటి గొడవలు జరిగిన కింది నెంబర్లకు తెలియజేయాలని ఆయన కోరారు 8712686052 ,8712686012 ఈ కార్యక్రమంలో మఠంపల్లి ఎస్సై పెద్దపంగు బాబు, పోలీస్ సిబ్బంది గుండు అంజయ్య గౌడ్, విజయ్ కుమార్ చక్రవర్తి రవీందర్ లక్ష్మణ్ ప్రియదర్శిని శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ గోదాదేవి అమ్మ వారికి అభిషేకాలు

**హుజూర్ నగర్ రూరల్, జనవరి 6,ప్రభాతవార్త**

మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆదివరాహ లక్ష్మీ నరసింహవేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ధనుర్మాస పూజా కార్య క్రమంలో భాగంగా మంగళవారం ఉదయం శ్రీ గోదాదేవి అమ్మ వారికి అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అర్చకులు స్వామి అమ్మ వార్లకు శతనామావళి, పాసురు తాత్పర్యం,మంగళ శాసనం, ఆరగింపు తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిపించారు.అదేవిధంగా దేవాలయం లోని క్షేత్ర పాలకుడు శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజ, గంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర, వడమాల, ప్రసాద నివేదనలతో పూల దండ అలంకరణ సహిత పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, శ్రీనివాసచార్యులు, రంగా చార్యులు, శ్రీకాంత్, యరగాని గురవయ్య, బ్రహ్మం,అశోక్, ప్రశాంత్ కుమార్, నరేందర్,బాలు, గోపాల్, నమత,సరిత,నాగమణి,అనిత,సుశీల, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్ గౌడ్, రమేష్, ఉపేందర్, తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యలను పరిష్కరిస్తాం సర్పంచ్



**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 06** నార్కెట్పల్లి మేజర్ గ్రామపంచాయతీ లోని ఆరో వార్డులో ప్రతి వీధిలో కూడా పారిశుద్ధ్య పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని నూతనంగా ఎన్నికైన ఆరో వార్డు సభ్యుడు బకరం జనార్ధన్ స్థానిక సర్పంచ్ జేరిపోతుల భరత్ కు వివరించారు. పారిశుద్ధ్య సమస్యలే కాకుండా వాటర్ బోరు పైపులు, సిసి రోడ్లు,ఇలా అనేక సమస్యలు వార్డు ప్రజలు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకురాగా మంగళవారం వార్డు సభ్యులతో కలిసి సర్పంచ్ స్వయంగా వార్డులో పర్యటించి ఆయా సమస్య లను పరిశీలించారు, వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం దీనిపై స్పందిస్తూ అన్ని సమస్యలను త్వరలో తీర్చేందుకు పూర్తి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో మంద గోపాల్, లింగాల ముత్తయ్య, లింగాల నాగరాజు,మంద నాగరాజు, లింగాల దేవేందర్,మంద రవి, మంద మహేష్, బాజా హేమంత్,భాజ భాను,మంద జానీ, పందుల రాకేష్,కొత్తూరు నవీన్,మంద భరత్, మంద అరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీహెచ్‌డీ సాధించిన తొలి పరిశోధకుడిగా గుడిమల్కాపురం గ్రామవాసి

### డాక్టరేట్ పట్టా సాధించిన వేములూరి పద్మభూషణాచారి మండలం నుండి ఫార్మసీ విభాగంలో పీహెచ్‌డీ సాధించిన తొలి పరిశోధకుడిగా వేములూరి పద్మభూషణ చారి



**చింతలపాలెం (ప్రభాతవార్త) జనవరి 6:** అనురాగ్ యూనివర్సిటీ, ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ నుంచి పీహెచ్‌డీ పట్టాను వేములూరి పద్మభూషణాచారి విజయ వంతంగా పూర్తి చేశారు. స్టేబిలిటీ ఇండికేటింగ్ మెథడ్ డెవలప్‌మెంట్ అండ్ వాలిడేషన్ ఫర్ సెలెక్టెడ్ డ్రగ్స్ బై లిక్విడ్ క్రోమటోగ్రఫీ" అనే అంశంపై నాలుగు సంవత్సరాల పాటు పరిశోధన చేసి, 2025 డిసెంబర్ 30న డాక్టరేట్‌ను పూర్తి చేశారు. చింతలపాలెం మండలం నుంచి ఫార్మసీ విభాగంలో పీహెచ్‌డీ సాధించిన తొలి పరిశోధకుడిగా ఆయన గుర్తింపు పొందారు. ప్రస్తుతం ఆయన అనురాగ్ ఫార్మసీ కాలేజ్, కోదాడలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ పరిశోధనను డా. డి. షిరీషా మేడం మార్గ దర్శకత్వంలో పూర్తి చేయగా, వారి విలువైన సహకారం, ప్రోత్సాహానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వేములూరి పద్మభూషణాచారి తండ్రి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (దీదిదితీ) డైరెక్టర్, పి ఎ సి ఎస్ చింతలపాలెం చైర్మన్ వేములూరి రంగాచారి. స్వస్థలం గుడిమల్కాపురం గ్రామం చింతలపాలెం మండలం. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చిన సందర్భంగా ఆయన ఆనందం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ఆశీర్వాదాలే ఈ విజయానికి ప్రధాన కారణమని తెలిపారు.

## పవిత్రమైన దేవాలయం ఒక గ్రంథాలయం

**డిండి, జనవరి 6, ప్రభాతవార్త,**



డిండి మండల కేంద్రంలో నవశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గ్రంథాలయమును శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నవశక్తి యువజన సంఘం సభ్యుడైన డిండి సర్పంచ్ నల్లగంతుల రవి పాల్గొని మాట్లాడుతూ దేవాలయం ఎంత పవిత్రమైనదో గ్రంథాలయం కూడా అంతే పవిత్రమైనదన్నారు. గ్రంథాలయం జ్ఞానోపదేశం చేసే ఒక దేవాలయం అని, జ్ఞానంతో సమాజంలో ఉండే వడిదుడుకుల ను, సమస్య లను ఎదుర్కోవడం సులభతరం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కౌసర్ రషీద్ పాల్గొని గ్రంథాల యమును శుభ్రం చేయడంలో నవశక్తి యువజన సంఘం సభ్యులు ముందుకు రావడం మంచిదన్నారు. ఈ గ్రంథాల యంను యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో నవశక్తి యువజన సంఘం అధ్యక్షులు లట్టుపల్లి శివ, ప్రధాన కార్యదర్శి సాయి బాబు, కోశాధికారి వెంకటేష్, సహాయ కార్యదర్శి మహేష్, ప్రవీణ్, సభ్యులు భరత్, బాలరాజ్ , మహేష్, వెంకటేష్, పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెరిగేలా పనిచేయాలి

కలెక్టర్ వి హనుమంతరావు
సంస్థాన్ నారాయణపురం, జనవరి 6
ప్రభాతవార్తప్రభుత్వ




ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు రోజురోజుకు పెంచాలని, అందుకు డాక్టర్లు, ఏఎన్ఎమ్ లు , ఆశలు పనిచేయాలని జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు సూచించారు. మంగళవారం నారాయణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో కలియ తిరిగారు. ఆస్పత్రిలో ఆ సమయంలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తితో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆశాడే కావడంతో ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ నెలలో ఎన్ని డెలివరీలు చేశారో అడగగా 35 డెలివరీలు జరిగాయని అందులో 9 ప్రైవేట్ ఆస్పత్రిలో జరిగాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 100!! కాన్పులు జరిగేలా వైద్యులు సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఇద్దరు మహిళ డాక్టర్లు ఉండటం శుభ పరిణామ అని, సాధారణ ప్రసవాలు పెరిగేలా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్ రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో ప్రమోద్ కుమార్, ఎస్సై జగన్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రవీనా, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు. దత్త విద్యార్థికి ఇంటి స్థలం మంజూరు చేసిన కలెక్టర్సంస్థ నారాయణపురం మండలం కంకణాల గూడెం గ్రామానికి చెందిన భరత్ చంద్ర చారిని జిల్లా కలెక్టర్ హనుమంతరావు దత్తత తీసుకున్న విషయం తెలిసిందే ప్రతినెల అతడికి చదువులకు అధిక భరోసా ఇస్తూ వారి కుటుంబానికి నెలకు సరిపడా సరుకులు అందజేయడం జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారం భరత్ చంద్ర చారిటిని సందర్శించిన కలెక్టర్ నిత్యవసర సరుకులతో పాటు దుప్పట్లు పుస్తకాలు అందజేశారు. అదేవిధంగా ఆ కుటుంబం నివసించేందుకు సరిగా ఇల్లు లేకపోవడంతో వారు పడుతున్న ఇబ్బందులను చూసి స్థానిక తహసిల్దార్ కు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం తరపున 200 గజాల స్థలాన్ని మంజూరు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేసి వారికి ఇంటి నిర్మాణం చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. త్వరలో భూమి పూజ కూడా చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# కన్నపేగును గుళ్ళో వదిలించుకున్న కర్కశ కన్నతల్లి

## శిశువును అక్కున చేర్చుకుని, పెంచుకుంటా అంటూ మరో తల్లి

బీబీనగర్, జనవరి 6 ప్రభాతవార్త:



నవ మాసాలు మోసి కన్న శిశువును పుట్టిన కొన్ని గంటల్లోనే గుళ్ళో వదిలేసి పేగు బంధాన్ని వదిలించుకున్న ఓ కసాయి కన్నతల్లి ... ఒకవైపు శిశువును అక్కున చేర్చుకుని ఆసుపత్రి కి తీసుకెళ్ళి వైద్య చికిత్స చేయించి బిడ్డను నాకు ఇవ్వండి పెంచుకుంటా అంటూ ఓ తల్లి పడ్డ ఆక్రందన మరొకవైపు.. చూపరులను ఆలోచింపజేసి, కంట తడి పెట్టించిన సంఘటన మంగళవారం భువనగిరి లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ భక్తేశ్వర ఆలయం లో మంగళవారం ఉదయం ఆరు గంటల సమయంలో అప్పుడే పుట్టి అమ్మ ఆదరణకు నోచుకోని ఓ పసిపాపను ఆలయ పూజారి ఆలయ ప్రాంగణంలో చూసి ఆ గ్రామ సర్పంచ్ కు సమాచారం అందించారు. గ్రామస్తులతో పాటు సంఘటన స్థలానికి చేరుకున్న గ్రామానికి చెందిన యాకరి సంగీత, పసికూన ను అక్కున చేర్చుకుని అమ్మ లేని లోటును తీర్చింది. పాప పరిస్థితి బాగా లేకపోవడంతో చలితో కుంచించుకు పోవడంతో తన భర్త పరమేష్ ఆశావర్కర్ బాలమణి సాయంతో పాపను బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్ళింది . ఆసుపత్రి సిబ్బంది పాప బొడ్డు పేగు, మాయను తొలగించి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం భువనగిరి జిల్లా ఆసుపత్రి కి పంపించారు. జిల్లా ఆసుపత్రి లో డాక్టర్లు పాపకు చికిత్స చేసారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి, బాలల సంరక్షణ కమిటీల ఆదేశానుసారం పసి పాపకు మెరుగైన వైద్యం అందించడానికి హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రి కి పంపించారు. పిల్లలు లేని తనకు దేవుని గుళ్ళో పసి పాప దొరికిందని, ఆ పాపను పెంచుకుంటా, ఇప్పించండి అంటూ యాకరి సంగీత అధికారులను, డాక్టర్ల ను ప్రాధేయపడింది. చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని, తమ వంతు సాయం అందిస్తామని అధికారులు సంగీతకు నచ్చజెప్పారు.

### పసి పిల్లలపై పైశాచికత్వానికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలి

కొడారి వెంకటేష్



బాలల హక్కుల పరిరక్షణ వేదిక నవజాత శిశువులను వదిలి వేయడం, చనిపోయిన శిశువులను దహణం చేయకుండా పారేయడం లాంటి పైశాచిక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. మంగళవారం భువ నగిరి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పసి పాపను, ప్రాణాలు కాపాడిన పడమటి సోమారం గ్రామానికి చెందిన యాకరి సంగీత పరమేష్ దంపతులను, ఆశావర్కర్ బాలమణి లను ఆయన అభినందించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భువనగిరి జిల్లా కేంద్రంలో ఆస్పత్రిలో "సర్కారు ఊయల" ను, అలాగే జిల్లా లోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో "సర్కారు ఊయల" ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# శ్రీ గోదా శ్రీనివాస కళ్యాణాన్ని విజయవంతం చేయండి

సూర్యాపేట టౌన్, జనవరి 06, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 14న అత్యంత వైభవంగా జరుగు శ్రీ గోదా శ్రీనివాస కళ్యాణం విజయవంతం చేయాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి తెలిపారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల తో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఒకే వస్త్ర దారణతో సుమారు 1200 మంది దంపతులు కూర్చోవడం అభినందనియమన్నారు. ప్రతి సంవత్సరం మాదిరీ గానే ఈ సంవత్సరం కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ ప్రధాన అర్చకులు నల్లన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు



తెలిపారు. ప్రతి రోజు ధనుర్మాసం సందర్భముగా 500 మంది తిరుప్పావై లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ భక్తులు గజ్జల రవీందర్, రంగినేని మాధవరావు, సత్యనారాయణ, ఆండాళ్ గోష్టి, వికాస తరంగిణి సభ్యులు, అర్చకులు సంకర్షణ చార్యులు, శ్రీహరి ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆహార భద్రత నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

స్థానిక సంస్థలఅదనపు కలెక్టర్ భాస్కర్ రావు
యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



జిల్లాలో ప్రజలకు అందించే ఆహార పదార్థాలు కల్తీ లేకుండా, నాణ్యంగా, శుభ్రంగా, ఆరోగ్యకరంగా ఉండేలా ఆహార భద్రత నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మరియు రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీ భాస్కర్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మినీ మీటింగ్ హాల్లో జిల్లా స్థాయి ఆహార భద్రత సలహా కమిటీ (డిస్ట్రిక్ లెవెల్ ఫుడ్ సేఫ్టీ అడ్వైజరీ కమిటీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షత వహించగా, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ప్రజలకు అందించే ఆహార విధానాలపై ఈ కమిటీ కీలకమైన నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. హోటళ్లు, హాస్టళ్లు, పాఠశాలలు, ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలు, పాల కేంద్రాలు, బేకరీలు, స్వీట్ హౌస్‌లు తదితర ఆహార తయారీ, విక్రయ కేంద్రాలలో కల్తీ జరగకూడదని స్పష్టం చేశారు. రంగులు కలిపిన ఆహారం, నాణ్యతలేని పదార్థాలు, కల్తీ నూనెలు, కుళ్లిపోయిన పదార్థాలు, కల్తీ పాలు, కల్తీ స్వీట్లు, కూరగాయలకు కృత్రిమ రంగులు అద్దడం వంటి చర్యలు చేపడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు అందించే ఆహారం తప్పనిసరిగా కల్తీ లేకుండా, శుభ్రంగా, నాణ్యంగా, ఆరోగ్యకరంగా ఉండాలని పేర్కొన్నారు. లైసెన్స్ పొందిన ఆహార పదార్థాలనే విక్రయించాలన్నారు. ఆర్గానిక్ ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలు ఆ దిశగా మొగ్గు చూపాలని, రైతులు ఆర్గానిక్ పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. కల్తీ ఆహారం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు, వ్యాధులు వస్తున్నాయని, కావున ఏ తినుబండారమైనా నాణ్యత ప్రమాణాలతో ప్రజలకు అందించాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం శిక్షలు విధిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆహార భద్రత అందరి సమిష్టి బాధ్యత అని, సురక్షి త ఆహారం అందించడంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి, జిల్లా వ్యవసాయ అధికారి రమణా రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. మనోహర్, జిల్లా విద్యా అధికారి సత్యనారాయణ, సివిల్ సప్లై అధికారి రోజారాణి తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి సమన్వయంతో కృషి చేయండి

.. నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 06



జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంల సహకారం తో నార్కెట్పల్లి మండల సమూల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని నార్కెట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నార్కట్ పల్లి మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య అధ్యక్షతన నూతనంగా నార్కట్ పల్లి మండలంలోని అన్ని గ్రామాలలో సర్పంచ్లు గా ఎన్నికైన అభ్యర్థులతో సర్పంచ్ల ఫోరం ఎన్నికకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నార్కట్పల్లి మండల సర్పంచ్ల ఫోరం గౌరవాధ్యక్షునిగా ఏనుగులదోరి సర్పంచ్ రేగట్టే రజిత వెంకట్ గోపాల్ రెడ్డి, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షునిగాజెరిపోతుల భరత్ ల ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా ఎల్లారెడ్డి గూడెం సర్పంచ్ ఎల్లందుల లింగస్వామి, చౌరవాణి సర్పంచ్ జక్కలి పరమేష్ యాదవ్, జువ్విగూడెం సర్పంచ్ చింతఅనిల్, కార్యదర్శి గా అమనబోల్ సర్పంచ్ కొంపల్లి సైదులు, కోశాధికారిగా దాసరి గూడెం సర్పంచ్ ఉప్పుల వెంకటరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి, నట్టు సత్తయ్య, కావటి యాదయ్య, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.